JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 318 07 మంగళవారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఆలోచన లేదు

**జనసైన్యం సిటి**

పెద్దపల్లి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ ఆఫీసు లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్ మీట్ నిర్వహించారు..ఈ ప్రెస్ మీట్ లో జిల్లా పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే లు పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జెడ్పీటీసీ గంట రాములు, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నిన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌస్‌ను సందర్శించారని తెలిపారు.మేడిగడ్డ బ్యారేజీకి, కన్నెపల్లి పంప్ హౌస్‌కు దాదాపు 10 కిలోమీటర్ల దూరం ఉందని, అక్కడ సుమారు 6 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహిస్తోందని చెప్పారు. దాదాపు లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, రైతులు వానల కోసం ఆకాశం వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. రిజర్వాయర్లు, చెరువులలో నీళ్లు లేవని చెప్పారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఆలోచన లేదని, నీళ్లను ఎత్తిపోయడానికి రకరకాల సాకులు చెప్తోందని విమర్శించారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముందుజాగ్రత్త చర్యగా పంపింగ్ ద్వారా రిజర్వాయర్లను, చెరువులను నింపేవారని, ఆ విధంగా 9–10 ఏళ్ల పాటు రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత, రైతు వ్యతిరేక విధానాల వల్లనే రాష్ట్రంలో మళ్లీ రైతులు అధోగతి పాలయ్యే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. రైతులకు మేలు జరగాలంటే ప్రభుత్వం తక్షణమే కన్నెపల్లి పంపులను ప్రారంభించి, రాష్ట్రంలోని రిజర్వాయర్లను, చెరువులను నింపాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి గతంలోనే కె.టి.ఆర్, హరీష్ రావు మరియు పార్టీ అధినేత కె.సి.ఆర్ శాసనసభలో, అలాగే పలుమార్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా స్పష్టంగా వివరించారని ప్రసంగీకుడు పేర్కొన్నారు.ప్రతిపక్షాలు కావాలనే ప్రజలను, రైతులను మభ్యపెట్టేందుకు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.

ప్రాజెక్టులో జరిగిన నష్టం మరియు పరిష్కారాలు

దేశంలో ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులలో చిన్నచిన్న సంఘటనలు జరిగాయని, అలాగే ఇక్కడ కూడా 7వ బ్లాక్‌లో కేవలం రెండు పిల్లర్లు మాత్రమే డిస్టర్బ్ అయ్యాయని స్పష్టం చేశారు.

వాటిని రిపేర్ చేసుకోవచ్చని ఇప్పటికే చీఫ్‌గా మరియు సుప్రీం కోర్టు కూడా సానుకూలంగా స్పందించి, తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చాయని గుర్తుచేశారు.

ప్రస్తుత ప్రభుత్వం కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తే ఆ పేరు ఎక్కడ కెసిఆర్‌కు వస్తుందోననే ఉద్దేశంతోనే ప్రాజెక్ట్ కూలిపోయిందని, పనికిరాదని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, నీటిని నిల్వ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ బ్యారేజ్ ఒక్కటే కాదు.ఈ




ప్రాజెక్టులో 3 బ్యారేజీలు, 19 పంప్‌హౌస్‌లు, 21 సబ్‌స్టేషన్లు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్ మరియు 203 కిలోమీటర్ల సురంగాలు ఉన్నాయి.ఇది 7 జిల్లాలలో విస్తరించి, 41 లక్షల ఎకరాలకు నీరందించే భారీ ప్రాజెక్ట్.దీనిని ఏదో అల్లాటప్పా కాంట్రాక్టర్ కట్టలేదు, ప్రపంచ దిగ్గజ సంస్థ అయిన ఎల్&టి నిర్మించింది.2021లో 29 లక్షల క్యూసెక్కుల వరద నీరు, 250 టీఎంసీల నీరు ప్రవహించినా ఈ ప్రాజెక్టు చెక్కుచెదరలేదు.మేడిగడ్డ బ్యారేజ్‌లో కేవలం రెండు పిల్లర్లు మాత్రమే దెబ్బతిన్నాయి.ఆ సంస్థకు 10 ఏళ్ల మెయింటెనెన్స్ బాధ్యత ఉన్నందున, ఎంత ఖర్చయినా తామే స్వయంగా రిపేర్ చేస్తామని ఎల్&టి ముందుకు వచ్చింది.అనుమతి ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినా కూడా ముఖ్యమంత్రి నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు.ప్రభుత్వం కావాలనే కక్షపూరితంగా రిపేర్లు చేయకుండా ఆలస్యం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది.ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక తప్పుడు నివేదిక అని, అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనుకూలంగా ఉందని ఆరోపించారు.ఎక్కడైనా ప్రాజెక్ట్ దెబ్బతింటే 24 గంటల్లో నివేదిక ఇచ్చిన సందర్భాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.

అయితే, ఆ ఎన్డీఎస్ఏ నివేదికలో కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో ఎక్కడా అవినీతి జరిగిందని ఒక్క ముక్క కూడా రాయలేదని, దానిని రిపేర్ చేసుకోవచ్చని చెప్పారని గుర్తుచేశారు.

ప్రస్తుతం లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా కిందకు పోతోంది, అక్కడ నీళ్లు పుష్కలంగా ఉన్నాయి.నిన్న కేటీఆర్ గారితో కలిసి దాదాపు 5000 మంది నాయకులం వెళ్లి అక్కడ నీళ్లు ఉన్నాయని కళ్లారా చూశాం.రెండు పిల్లర్ల సాకు చూపించకుండా, నీటిని లిఫ్ట్ చేయడానికి మరియు కన్నెపల్లి పంప్‌హౌస్ ఆన్ చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

అన్నారం ప్రాజెక్ట్ విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ)ని తీసుకువచ్చారని, అయితే ప్రపంచంలో ఎక్కడా ఇలాంటివి జరగలేదా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్ట్ కాపర్ డ్యామ్ కొట్టుకుపోయినా, ఎస్ఎమ్‌పిసికొలాప్స్ అయి కార్మికులు చనిపోయినా అక్కడికి ఎన్డీఎస్ఏ వెళ్లలేదని గుర్తుచేశారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం (ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి), కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కలిసి కట్టుగా తెలంగాణ ప్రాంత రైతులను అరిగోస పెట్టడానికి చీఫ్‌గాని అడ్డం పెట్టుకుంటున్నారని ఆరోపించారు.'సూపర్ ఎల్ నినో' విపత్తు వస్తోందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఒకవేళ వర్షాలు పడకపోతే, నీళ్లను లిఫ్ట్ చేయకపోతే తాగునీరు, సాగునీటి పరిస్థితి ఏంటని, రాష్ట్ర భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు.ప్రభుత్వం ఎప్పుడు చూసినా కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన రెండు పిల్లర్ల గురించే మాట్లాడుతోందని విమర్శించారు.నీళ్లు ఇస్తే పంటలు పండుతాయి, అప్పుడు పంట కొనాలి, యూరియా ఇవ్వాలి, రైతు బంధు మరియు బోనస్ ఇవ్వాలి, విద్యుత్ అందించాలి కాబట్టి... ఆ ఖర్చులన్నింటి నుంచి తప్పించుకోవడానికే ప్రభుత్వం రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని ఆరోపించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణలోనే యూరియా కోసం ఒక యాప్ తీసుకువచ్చారని, దీనివల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం నాలుగు సార్లు రైతు బంధును ఎగబెట్టిందని, అలాగే కేవలం 7 రకాల సన్న వడ్లకే ?500 బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారని, కానీ ఆ 7 రకాలు అసలు మార్కెట్‌కే రావు కాబట్టి బోనస్ ఎగవేయడానికే అలా చెప్పారని విమర్శించారు.

ప్రస్తుత ప్రభుత్వ వ్యవహార శైలి తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని సర్వనాశనం చేసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఆత్మహత్యలు లేకుండా, సంతోషంగా ఉన్న రాష్ట్రాన్ని నిర్మిస్తే.. నేడు రైతులు తల్లడిల్లే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితికి ప్రస్తుత చేతగాని ప్రభుత్వం, అవగాహన లేని మరియు అబద్ధాలకోరైన ముఖ్యమంత్రే కారణమని విమర్శించారు.

కన్నెపల్లి పంపుహౌస్‌ను తక్షణమే ప్రారంభించి, వృథాగా పోతున్న లక్షలాది క్యూసెక్కుల నీటిని రిజర్వాయర్లలో నింపాలని డిమాండ్ చేశారు.వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం రక్షణగా నిలబడాలని కోరారు.ప్రభుత్వం స్పందించని పక్షంలో, లక్ష మంది రైతులతో కన్నెపల్లి పంపుహౌస్‌ను ముట్టడిస్తామని ఖు= గారు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇది జరిగి తీరుతుందని హెచ్చరించారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క వంటి కాంగ్రెస్ నాయకులు.. పంపుహౌస్ ద్వారా నీళ్లు నింపితే భద్రాచలం పట్టణమే కొట్టుకుపోతుందని, కింద ఇబ్బందులు వస్తాయని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు.కేటీఆర్ అక్కడికి వెళ్లారు కాబట్టి, నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది కాబట్టి, ఆ బాధ్యత నుంచి తప్పించుకోవడానికి ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు.కన్నెపల్లి పంపుహౌస్‌కు, అన్నారం బ్యారేజ్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉందని, కేవలం అక్కడి నీటి ధారల నుండి నీటిని పంప్ చేయమని అడుగుతుంటే.. ప్రాజెక్ట్ కొట్టుకుపోతుందని మాట్లాడటంలో అర్థం లేదన్నారు.పంప్‌హౌస్‌లను ఆన్ చేయకపోవడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, వారి ఆవేదనను తెలియజేశారు.కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని పంపులను తప్పకుండా వెంటనే ఆన్ చేయాలని, పెద్దపల్లి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ తరుపున, రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటి పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలోని సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర, ఇస్కాన్ వంటి సంస్థలకు అప్పగించడం వల్ల విద్యార్థులకు నాసిరకం భోజనం అందుతున్న పరిస్థితి ఉందని, ఆ కాంట్రాక్టులను రద్దు చేసి గతంలో మాదిరిగా మహిళా సంఘాలకే బాధ్యతలు అప్పగించాలని కోరారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. చట్టం అమలు లేకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ





తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాలల్లోనే పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నాయని, ఈ విధానాన్ని ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 7, 8, 9లను రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు దానిని అమలు చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే ఆ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంజన , జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఇసాక్, సహాయ కార్యదర్శి బోగేష్, గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, రోహిత్ సందేశ్ నరేష్ నాయకులు సాయి మనోజ్, సింగ్, మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



నవీన్ రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



వెంకటేశ్వర్లకు జన్మదిన శుభాకాంక్షలు



సంపత్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# కార్పొరేటర్ల ఫోన్ కొనుగోలు టెండర్ రద్దు చేయాలి





**జనసైన్యం సిటి**

కార్పొరేటర్లకు, కో ఆప్షన్ సభ్యులకు ఫోన్ కొనుగోలు టెండర్ కు 28 లక్షల రూపాయల టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ కొలగాని శ్రీనివాసులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గుడికందుల సత్యం మాట్లాడుతూ ప్రజలు నీటి పన్ను, చెత్త పన్ను, ఇంటి పనుల ద్వారా చెల్లించిన డబ్బులతో కార్పొరేటర్లకు మొబైల్ కొనుగోలు చేయడమేంటని ప్రశ్నించారు.వెంటనే ఈ టెండర్ ను రద్దు చేయాలని అన్నారు. కార్పొరేటర్లకు ఇన్నోవా కొనుగోలు చేయడానికి స్తోమత ఉంది గాని సెల్ ఫోన్లు లేవా? ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ కార్పొరేటర్లకు ఫోన్లు ఎలా కొనిస్తారని ఇప్పటికే ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజావాణి, ఫోన్ ఇన్ కార్యక్రమాలు ఉన్నాయని, ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఇలాంటి చర్యలను విరమించుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికుల ఆర్థిక పరిస్థితి బాగాలేదని, చాలీచాలని జీతంతో బ్రతుకుతున్నారని అవసరమనుకుంటే మున్సిపల్ కార్మికులందరికీ కార్పొరేషన్ నిధుల నుండి ఫోన్లు కొనివ్వాలి గాని, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న కార్పోరేటర్లకు ఎందుకు ఫోన్లు కొనిస్తారని ప్రశ్నించారు ఎ టెండర్లు రద్దు చేసే అంతవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉదృతం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా కార్పోరేటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫోన్ కొనుగోలు టెండర్ను రద్దుచేసి ప్రజాధనాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయికంటి శ్రీనివాస్, ఆర్. శ్రీనివాస్, డి.శ్రీకాంత్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**జనసైన్యం సిటి**



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, పాలకమండలి సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం ఆహ్వానం మేరకు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల సమస్యలు, శాఖ పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆకుల నరసన్న, పాలకమండలి సభ్యులు, ఉద్యోగులు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హరివిందర్ సింగ్ గూడ ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్, పోలు కిషన్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోటా రామస్వామి తదితరులను ఘనంగా సన్మానించారు. అనంతరం టీఎన్జీవోస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్నను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, రైతుల కష్టసుఖాలు తెలిసిన యువ నాయకుడు ఆకుల నరసన్న మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులు కావడం అభినందనీయమని, ఈ అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. "దేశానికి వెన్నుముక రైతులైతే, రైతుకు వెన్నుముక వ్యవసాయ శాఖ. వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాలతో కలిసి నిరంతరం కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ నాయకులు తమ కార్యాలయానికి రావడం సంతోషంగా ఉందని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగుల సేవలు కీలకమని పేర్కొన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణ, కమిట్‌మెంట్, సేవాభావం, రైతు పట్ల అంకితభావం కలిగిన నాయకుడు ఆకుల నరసన్న మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులు కావడం రైతాంగానికి మేలు చేసే నిర్ణయమని అన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ఆయన సమర్థ నాయకత్వం అందిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, కాజా ,రాజు, లవ కుమార్, నారాయణ, అల్లె శ్రీనివాస్ కాంతయ్య పవన్ మనోహర్ పాలకమండలి సభ్యులు, ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**జనసైన్యం సిటి**

రైతులకు ప్రజాపాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు రైతులు సంబరాలు చేసుకున్నారు. వ్యవసాయానికి పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులు అందించిన సందర్భంగా ఈరోజు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని మల్కాపూర్, లక్ష్మంపూర్ గ్రామాల రైతులతో పాలాభిషేకం సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తోందని అన్నారు. రైతు పండుగ జరుగుతున్న ఈ సందర్భంగా రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేసినందుకు నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని, రైతుకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి రూ. 12,000 ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. రైతుల పక్షాన నిలబడి రేవంత్ అన్న నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం పని చేస్తోందని, రాబోయే రోజుల్లో కూడా రైతులందరూ ఈ ప్రభుత్వానికి ఆశీర్వాదం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్స్ కాంతాల జగన్ రెడ్డి, వరాల నర్సింగ్ బొమ్మ ఈశ్వర్ గౌడ్ మిరియాల శ్రీధర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు కాశిపాక శంకరయ్య, తేజ సందీప్ పెంట శేఖర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎఫ్ విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలి



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలనే డిమాండ్ తో ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల బంద్ కు "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్ఎస్ఎఫ్) పిలుపునిచ్చిందని రాష్ట్ర కార్యదర్శి గాండ్ల వేణు అన్నారు, సోమవారం రోజున కరీంనగర్ పట్టణ కేంద్రంలో దానికి సంబంధించిన పోస్టర్లను విద్యార్థులు,నాయకుల సమక్షంలో విడుదల చేశారు, అనంతరం వేణు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు అయిన ఎస్ఆర్, శ్రీ చైతన్య, నారాయణ, అల్ఫోర్స్ దోపిడీ రోజు రోజుకు పెరిగిపోతోందని తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో కార్పొరేట్ యాజమాన్యాలు తాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్పొరేట్ వ్యవస్థ వాళ్ల ఎప్పటికైనా విద్యారంగానికి ముప్పే అని ఆయన అన్నారు, వెంటనే తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను బ్యాన్ చేసి విద్యాహక్కుఫీజు నియంత్రణ చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో రానున్న రోజుల్లో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి ఐక్యకార్యాచరణ తో ముందుకు వెళ్లి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, అంతేకాకుండా ఈ 10వ తేదీన నిర్వహించే బంద్ లో అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలు అందరూ సంపూర్ణంగా పాల్గొనాలని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అందరూ కూడా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్,సుమన్, రాకేష్,అంజి విద్యార్థులు పాల్గొన్నారు.

## హరీష్ రావు గారి చేయూత పలు పేద కుటుంబాలకు భరోసా!



**జనసైన్యం సిటి**

సిద్ధిపేట ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్ పేర్కొన్నారు.చిన్నకోడూర్ గ్రామానికి చెందిన కర్రోల కనకయ్యకు తన్నీరు హరీష్ రావు అందించిన టీ స్టాల్ ను సోమవారం నాడు పిన్నింటి అబ్బిరెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర తో కలసి టి స్టాల్ ఓపెన్ చేసిన కాముని శ్రీనివాస్ మాట్లాడారు.

ఆర్థికంగా వెనుకబడిన చాయికొట్టు నిర్వాహకులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో టీ స్టాల్స్ అందించడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగు నింపే కార్యక్రమాలను చేపట్టడం హరీష్ రావు గారి ప్రత్యేకత అని కొనియాడారు.సిద్ధిపేట అభివృద్ధిని దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిపిన హరీష్ రావు , అదే సమయంలో పేదలు, రైతులు, చిన్న వ్యాపారులు, కార్మికులు వంటి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి స్పందించే నాయకత్వం చాలా అరుదుగా కనిపిస్తుందని అన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రతి రోజూ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావడం హరీష్ రావు నాయకత్వానికి నిదర్శనమని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించడం, అవసరమైన వారికి చేయూతనివ్వడం వంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.ప్రజల ఆశీర్వాదం, అభిమానమే తనకు అతిపెద్ద బలం అన్న భావనతో సేవ చేస్తున్న హరీష్ రావు సేవలు ఇలాగే కొనసాగాలని మండల బీఆర్ఎస్ నాయకులు ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, పిన్నింటి అబ్బిరెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, సుంచు ఎల్లం, పంపరి కనకయ్య, కాల్వ ఎల్లం, ఏలేటి రాజారెడ్డి, రాజు దొర, శివ, సబ్బెన కనకయ్య, బంక పోషయ్య, అయ్యా రాజయ్య, మన్నే ఆనంద్, పిట్ల ప్రేమ్ చాంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల తో నిరుపేదల జీవితాల్లో వెలుగులు



**జనసైన్యం సిటి**

గంగాధర ప్రజా కార్యాలయంలో గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర ప్రజా కార్యాలయంలో సోమవారం గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.లబ్ధిదారులు అన్నాల్దాస్ లలిత,విలసాగర్ లక్ష్మీ,దూలం కవిత,జోగుల సతవ్వ,గడ్డం నవీన,పైడ్ల మల్లమ్మ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరో 2000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి ఇండ్లు లేని వారికి కేటాయిస్తామని పేర్కొన్నారు.చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో రామ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్, స్థానిక సర్పంచ్ దూలం కళ్యాణ్, బిర్ల ఆనందం, సాగి అజయ్ రావు, దూల వీరేశం, అత్తాపురం తిరుపతి, రాచమల్ల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు కడారి కనుకయ్య, రెండ్ల రాజిరెడ్డి, గుండ వేణి తిరుపతి, ఆరే రాజశేఖర్, వేముల అంజి, బైరి శేట్టి సంపత్, దాతు అంజి, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**జనసైన్యం సిటి**



మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారు హాజరై కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పుల అంజన్ ప్రసాద్ తో పాటు పలువురు నాయకులతో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం కార్యక్రమాన్ని విదేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త ఈ దేశానికి మాజీ ఉప ప్రధానిగా మరియు అనేక మంత్రిత్వ శాఖలకు మంత్రిగా పనిచేసి ఈ దేశ అభివృద్ధి కోసం, పరిముఖ్యంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ . శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉండి ఆ రోజు 1971లో ఇండో - పాక్ యుద్ధం జరిగినప్పుడు మన దేశం గెలవడానికి అనేక విధంగా సహాయ సహకారాలు అందించినటువంటి గొప్ప నాయకుడు జగ్జీవన్ రామ్ , అయిన జీవించినంత కాలం ఈ దేశం కోసం, దళిత జాతి కోసం, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి ఈరోజు వర్ధంతి సందర్భంగా వారికి యావత్ కాంగ్రెస్ పార్టీ అంతా కూడా ఘనంగా నివాళులు అర్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్,వెన్న రాజ మల్లయ్య, సురేందర్ రెడ్డి, వంగల విద్యాసాగర్, కళ్ళపల్లి బాలరాజు, వెన్నం రజిత రెడ్డి, ఫహద్, కంకణాల అనిల్ కుమార్, మనోజ్, మాదాసు శ్రీనివాస్, జీడి రమేష్, ఇమ్రాన్, జూపాక సుదర్శన్, వీర దేవేందర్, ఇమ్రాన్ ఘని, సుంకరి గణపతి, సరిల్లా రతన్ రాజు, సత్తినేని శ్రీకాంత్, కిరణ్ రెడ్డి, షబానా మహమ్మద్ అనీఫ్, ఇమామ్, మాలోతు మహాలక్ష్మి, బషీరుద్దీన్, పాషా, శిల్ప, పెంట శేఖర్, కర్రె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు.

**జనసైన్యం సిటి**



మేరా యువ భారత్ కరీంనగర్ 1 వ డివిజన్ యూత్ ఆధ్వర్యంలో భారత జాతీయవాది,విద్యావేత్త డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 1వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బారి అపర్ణ జితేందర్ ముఖ్య అతిథిగా హాజరై,డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,దేశ సమైక్యత,జాతీయ సమగ్రత కోసం డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యువజన అవార్డీ తొర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ,యువత దేశభక్తి, సేవాభావంతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువత గుర్రం వెంకటేష్,నక్క ప్రమోద్,శివరాత్రి అశోక్,మురళి,వెంకటేష్,రమేష్, ప్రశాంత్ తదితర సామాజిక కార్యకర్తలు పాల్గొని డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులర్పించారు.

## రన్నింగ్ కాలమ్

కార్పొరేటర్ల ఫోన్లకోసం
ఖర్చుపెట్టే కార్పొరేషన్
కరీంనగర్ ప్రజలకు
అందకపోయినా రేషన్

వసూలైన సొమ్మంతా
జనాలు కట్టిన పన్నులు
ప్రజోపయోగం కాకుండా
స్వార్థానికి చూసే కన్నులు



-పెనుగొండ
బసవేశ్వర్..

## మానకొండూర్ లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఘనంగా జయంతి వేడుకలు



**జనసైన్యం సిటి**

మానకొండూర్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతదేశ సమైక్యతకు, జాతీయవాద సిద్ధాంతాలకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం నిరంతరం పోరాడిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. భారతదేశంలో "ఒకే దేశం – ఒకే రాజ్యాంగం – ఒకే జెండా" అనే సిద్ధాంతాన్ని బలంగా సమర్థిస్తూ దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడని పేర్కొన్నారు.
ఆయన ఆశయాలు, దేశభక్తి, త్యాగస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని, ప్రతి కార్యకర్త ఆయన చూపిన మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, కంది రాజిరెడ్డి, బిజెపి నాయకులు సోన్నకుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు ఎదులాపురం అశ్విన్ తేజ, కార్యవర్గ సభ్యులు చామంతుల నరేందర్, కొంద్ర సురేష్, బీజేవైఎం నాయకులు బండి అఖిల్, వ్యాట కిషన్ రెడ్డి మండల పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# క్షమాగుణంతో ఆయురారోగ్యాలు, మానసిక ప్రశాంతత !

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి

(07 జూలై "ప్రపంచ క్షమాగుణం దినం" సందర్భంగా)




మనకు చెడు చేసిన వ్యక్తి మన ఆదీనంలోకి వచ్చినపుడు వారిపై హానికరమైన లేదా ప్రతీకార చర్యలకు పూనుకోకుండా వదిలేయడాన్ని 'క్షమాగుణం', 'మన్నించడం', లేదా 'క్షమ' అంటాం. క్షమాగుణం ఓ శక్తివంతమైన ఆయుధం. క్షమాగుణంతో సంతోషం, ఆరోగ్యం సిద్ధిస్తాయి. అందువల్లనే "క్షమయా సాధ్యతే సర్వమ్" అన్నారు పెద్దలు. తనయపైకి రాయి విసిరిన వ్యక్తికి తియ్యనైన ఫలాలను ఇచ్చే వృక్షం, భూమాత ఓర్పును క్షమాగుణానికి నిలువెత్తు నిదర్శనం. 'క్షమయా ధరిత్రి' అని వింటున్నాం. భూమాత క్షమాగుణానికి ప్రతీకగా నిలుస్తున్నది. పొరపాటు చేయడం మానవ సహజ గుణం. క్షమించడం దైవగుణం. మంచి పౌరులకు ఉండవలసిన గుణాల్లో క్షమాగుణం కూడా ప్రధానమైనది. క్షమాగుణం వల్ల క్రోధం నశిస్తుంది.

### ప్రపంచ క్షమాగుణం దినోత్సవం:

మనిషికి శాంతి, మనసుకు ప్రశాంతత కావాలి. క్షమాగుణం వల్ల మానసిక ప్రశాంతత కలగడం, అనవసర ఒత్తిడి నుంచి బయట పడడం, అనవసర గొడవలు తగ్గి మానవ సంబంధాలు మెరుగుపడడం జరుగుతుంది. సమస్త జంతువుల్లో మనిషికి మాత్రమే క్షమాగుణం ఉంటుంది. క్షమాగుణం ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ పౌర సమాజం ప్రతి ఏట 07 జూలై రోజున "ప్రపంచ క్షమాగుణం దినం (గ్లోబల్ ఫర్గివ్‌నెస్ డే)" పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. క్షమాగుణం ప్రాధాన్యాలను అవగాహన పర్చడం, దాని ప్రయోజనాలను వివరించడం లాంటి అంశాలను చర్చించడానికి ఈ దినోత్సవం ఉపకరిస్తుంది. క్షమించే వారిని చేతకాని వాడిగా చూస్తున్న సమాజం మనది, కాని అది ఒక అసమానమైన గొప్ప గుణం అని తెలుసుకోవాలి. క్షమాగుణం లేని వారిలో ఆందోళన, ఒత్తిడి, బిపీ, అసహజ భావోద్వేగాలు, ఆవేశాగ్ని, నిరాశలు పెరుగుతూ మానసిక ప్రశాంతత, జీవన సమతుల్యతలు తరుగుతాయి. 2026 ప్రపంచ క్షమాగుణం దినోత్సవం ఇతివృత్తంగా "క్షమాగుణం శక్తిని తెలుసుకుందాం (పవర్ ఆఫ్ ఫర్గివ్‌నెస్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది.

### క్షమించడం ఓ స్వయం నియంత్రణ:

క్షమించడమనేది ఒక స్వయం నియంత్రణ. పశ్చాత్తాప బుద్ధి కలిగిన వాడికి క్షమాగుణం విలువ తెలుస్తుంది. నటించే వారికి క్షమాభిక్ష దుష్ఫలితాలను ఇస్తుంది. దోషికి తగిన శిక్ష విధిస్తేనే అది అతడిని నిర్దోషిగా మార్చుతుంది. ఓరిమికి పరాకాష్ఠ క్షమాగుణమే. ఇది ధీరుల, జ్ఞానవంతుల లక్షణం. ఎవరు కోపగించుకున్నా తాను నిబ్బరంగా ఉంటూ, కఠినమైన మాటలు పలికినా విననట్లు జవాబు ఇవ్వకుండా ఉండడం, అవమానం పొందినా మనసులో పెట్టుకోకుండా ఉండడం, ఆ వ్యక్తిని క్షమించడం లాంటి లక్షణాలు క్షమించే వారికి ఉంటాయి. క్షమాగుణంతో పాటు సహనశీలత ఉన్న వారు దైవ సమానులుగా భావించబడుతూ, మనిషిని మహాత్మున్ని చేస్తాయి. పగ వల్ల పగ పోదని గమనించాలి.

పగపై నీళ్లు చల్లే గుణమే క్షమాగుణం. క్షమాగుణం ఉన్న వారిలో పగ, కోపం లాంటివి ఉండవు. కోపంలోనూ, పగలోనూ చేసే పనులు విధ్వంసకరంగా, అత్యంత చెడు చేసేవిగా, మానవ సంబంధాలను తుంచేవిగా ఉంటాయి. అపకారికి ఉపకారం చేయడమే క్షమాగుణం అనబడుతుంది. క్షమాగుణం ఆచరణయోగ్యమే కాని అసాధ్యం కాదు. లౌకిక జీవితంలో సుఖశాంతులకు, ఆధ్యాత్మిక జీవితంలో ఉన్నతికి ఉపయోగపడేది క్షమాగుణమే. ఓర్పు, క్షమ, శాంతి అనే గుణాలు జీవితాన్ని అర్థవంతంగా చేస్తాయి. బలహీనుడు ఎన్నడూ క్షమించలేడు, క్షమాగుణం బలవంతుడి లక్షణం. క్షమాపణ మన హృదయాలను, ఆత్మను స్వేచ్ఛగా మార్చుతుంది.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు







మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు


ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

## జంతువుల నుంచి సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**జనసైన్యం సిటి**

మన చుట్టు ఉండే కుక్కలు, పిల్లులు, ఎలుకలు, పక్షులు, గబ్బిలాలు, కోతులు లాంటి జంతువుల నుంచి సంక్రమించే జునోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, లేని యెడల పలు వ్యాధులు సోకే ప్రమాదముందని విశ్రాంత ప్రిన్సిపల్, కాలమిస్ట్, సామాజిక విశ్లేషకులు లయన్: డాక్టర్: కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు పద్మానగర్ మానేరు ఉన్నత పాఠశాలలో శాతవాహన లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన ప్రపంచ జునోసిస్ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దాదాపు 70 శాతం వ్యాధులు జంతువుల నుంచే వస్తున్నాయని వివరించారు. 06 జూలై 1885 రోజు ప్రఖ్యాతి శాస్త్రవేత్త లూయిస్ ఫాశ్చర్ రేబిస్ టీకాను కనుగొన్న సందర్భంగా ప్రతి ఏటా ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. మనం పెంచుకునే కుక్కలు, పిల్లులు, పందులు లాంటి జంతువులతో జాగ్రత్తగా ఉండాలని, వాటిని ముట్టుకున్న తర్వాత తప్పకుండా చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. గబ్బిలాల నుంచి కరోనా రావడం చూసామని, అలాగే బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ, ర్యాబిస్, ఎబోలా, మంకీపాక్స్ లాంటి వ్యాధులు జునోటిక్ వర్గంలోకి వస్తాయని తెలిపారు. సభాధ్యక్షత వహించిన శాతవాహన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు లయన్ కడారు అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ అంశాల పట్ల అవగాహన పెంచుకొని జనరల్ నాలెడ్జ్ పొందాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా వచ్చే ముఖ్యమైన క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా హాజరైన కడారు సునితా రెడ్డి వందన సమర్పణ చేశారు.

## చల్లూరు పిహెచ్‌సిలో ఖాళీగా ఉన్న పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలి




చల్లూరు PHC లో ఖాళీగా ఉన్న ఫార్మసిస్ట్ మరియు మూడు ఏఎన్ఎం పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు చల్లూరు లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి రవి ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ బృందం స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ప్రైమెరీ హెల్త్ సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఏ విధంగా పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తారని ప్రశ్నించారు. చల్లూరు లో గత రెండు సంవత్సరాలుగా ఫార్మసిస్టు లేకుండా హాస్పటల్ నడుస్తుంది. ముగ్గురు ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నవి. హెడ్ నర్సు మరియు మరో ముగ్గురు డిప్యూటేషన్ల మీద ఇక్కడి నుండి వేరే హాస్పటల్ వెళ్లి పనిచేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ హాస్పిటల్ లో సరైన సిబ్బంది లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద ప్రజలు సంపాదించిందాంట్లో సుమారు 60 శాతం వైద్య ఖర్చులకే పోతున్నవి సరైన వైద్యం అందక అర్ధ ఇస్తూ మరణిస్తున్నారు .అలాంటి వారికి ఎంతో భరోసానిచ్చే ఈ ప్రైమరీ సెంటర్లలో సంవత్సరాల తరబడి సరిపడా సిబ్బంది లేక వైద్యం అందించలేకపోతున్నారని హాస్పటల్ కి వచ్చిన రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ గారి జోక్యం చేసుకొని ఇక్కడి నుండి డిప్యూటేషన్ మీద వెళ్లినటువంటి వారిని వెంటనే ఈ సెంటర్ కి తీసుకురావాలి అదే విధంగా అర్జెంట్గా అవసరం ఉన్నటువంటి ఫార్మాసిస్టులు వెంటనే నియమించాలి ఖాళీగా ఉన్న మూడు ఏఎన్ఎం పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద ప్రజలందరినీ ఐక్యం చేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింప చేసే విధంగా ఒక సమరశీలమైన పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభమైంది గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే దోమల తోటి డెంగ్యూ మలేరియా టైఫాడు లాంటి సీజనల్ వ్యాధులు విద్యమిస్తున్నవి దీనితో పేద ప్రజలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవించాల్సి వస్తుంది కాబట్టి జిల్లా కలెక్టర్ గారు వెంటనే జిల్లాలో అన్ని ప్రైమరీ సెంటర్లో ఖాళీగా ఉన్నటువంటి పోస్టు అన్నిటిని భర్తీ చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాల్మన్, బల్ల అజయ్, పొలు గణేష్, రాగుల వినయ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు....

## అంబేద్కర్ స్టేడియంలో ఉన్న వాకింగ్ ట్రాక్‌ను మరమ్మత్తు చేయించండి



**జనసైన్యం సిటి**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్లో ఉన్న వాకింగ్ ట్రాక్ మరమ్మత్తు గురించి ఈరోజు ఉదయం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారిని నగర పాలక సంస్థ మేయర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది స్టేడియంలో వాకింగ్ ట్రాక్ దెబ్బతిని గుంతలుగా ఏర్పడడం వల్ల వర్షపు నీరు నిలిచి వాకింగ్ చేయడానికి ఇబ్బంది కలుగుతుందని అలాగే నిరుపయోగంగా ఉన్న మరొక ట్రాకును మరమ్మతు చేసి ఉపయోగం లోకి తేవాలని కోరడం జరిగింది వెంటనే స్పందించిన అధికారులు త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గుడిపాటి రమణారెడ్డి చాడ రవీందర్ రెడ్డి వీ-ఝా హమీద్ బండవరం సుమన్ మిరియాల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు

## మామిడి సాగులో శాస్త్రీయ విధానాలు పాటించి అధిక ఆదాయం పొందాలి




మామిడి సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే అధిక దిగుబడితో పాటు నాణ్యమైన పంటను సాధించి రైతులు మెరుగైన ఆదాయం పొందవచ్చని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మామిడి వర్క్‌షాప్‌లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సాగులో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, ఆధునిక సాగు విధానాలపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు.వర్క్‌షాప్‌లో ఉద్యాన శాఖ నిపుణులు నాణ్యమైన మొక్కల ఎంపిక, శాస్త్రీయ పద్ధతుల్లో తోటల ఏర్పాటు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి యాజమాన్యం, సమతుల్య ఎరువుల వినియోగం, పురుగు--తెగుళ్ల సమగ్ర నివారణ, పంట అనంతర నిర్వహణ, మార్కెటింగ్ అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటి అంశాలపై రైతులకు సవివరంగా వివరించారు.

అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రైతులు సంప్రదాయ వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ విధానాలను అవలంబిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని చెప్పారు. మామిడి వంటి ఉద్యాన పంటలు రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, నాణ్యమైన నాట్లు, నీటి సంరక్షణ పద్ధతులు, ఉద్యాన పంటల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆధునిక సాగు విధానాలతో ముందుకు సాగాలని, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, ఉద్యాన రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, మరియు ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన బాలికల రెసిడెన్షియల్ ఏర్పాటు చేయాలి




కరీంనగర్ జిల్లా కేంద్రంలో గిరిజన బాలికల పాఠశాల, రెసిడెన్షియల్ ఏర్పాటు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్థానిక ముకుంద లాల్ విశ్వ భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికశీదుల సత్యం, లంబాడి హక్కుల ఐక్యవేదిక నాయకులు లక్పతి నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, టిఆర్ఎస్ గిరిజన విభాగం నాయకులు భూక్య తిరుపతి నాయక్, సంతోష్ నాయక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎస్సీ బీసీ మైనారిటీలకు గురుకులాలు ఉన్నాయని గిరిజన బాలికల పట్ల వివక్ష చూపడం సరైన కాదని అన్నారు. వివిధ గ్రామాల్లోని, తండాల్లోని నివసిస్తున్న గిరిజన వాసులు పట్టణానికి 30 సంవత్సరాల క్రితమే వచ్చి స్థిరపడ్డారని, చింతకొండ శాంతినగర్ పద్మా నగర్ తీగలగుట్టపల్లి చంద్రపురి కాలనీ తదితర ప్రాంతాల్లో అనేక మంది గిరిజనులు నివసిస్తున్నారని వారి పిల్లలు చదువును ప్రోత్సహిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన రెసిడెన్షియల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గిరిజన బాలికలకు వెంటనే పాఠశాల రెసిడెన్షియల్ ఏర్పాటు చేసే వరకు సిపిఎం ఆధ్వర్యంలో గిరిజన సంఘాలు ఐక్య కూటమిగా ఏర్పడి రెసిడెన్షియల్ సాధించుకునే వరకు ఉద్యమిస్తామని అన్నారు. దశలవారీగా ఎమ్మెల్యే మంత్రి కేంద్ర సహాయ మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వడం, కలెక్టరేట్ ముందు ఆందోళన కార్యక్రమాలతో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము గిరిజన బాలికల పాఠశాల రెసిడెన్షియల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్, సిపిఎం నాయకులు రాంపల్లి శ్రీనివాస్, డబుల్ కార్ శ్రీకాంత్, కొయ్యడ అనిల్, బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి.

**జనసైన్యం సిటి**

భారతదేశ స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, కరీంనగర్ 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల - తంగేళ్ల కిరణ్ కుమార్ లు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అనన్యసామాన్యమైనవని కొనియాడారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి, దేశంలో సామాజిక సమానత్వం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు.స్వతంత్ర సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.





డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

# ప్రభుత్వ చర్యలను ప్రశ్నించటమే నేరమా?

ప్రజాస్వామ్యంలో అధికారాన్ని గెలుచుకోవడం ఎంత ముఖ్యమో, అధికారాన్ని ప్రశ్నించే హక్కును కాపాడటం అంతకంటే ముఖ్యమైనది. ప్రభుత్వాలు ఎన్నికల ద్వారా వస్తాయి. కానీ రాజ్యాంగం ద్వారా ఏర్పడిన పౌర హక్కులు ఎన్నికల ఫలితాలతో మారిపోవు. ఒక ప్రభుత్వం ప్రజల విమర్శలను, అసమ్మతిని, నిరసనలను సహజ ప్రజాస్వామ్య ప్రక్రియగా స్వీకరించకుండా వాటిని నేరంగా పరిగణించడం ప్రారంభించిన క్షణం నుంచే ప్రజాస్వామ్యం బలహీనపడటం మొదలవుతుంది. గత పన్నెండేళ్లుగా దేశ రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే, అధికారాన్ని ప్రశ్నించే వ్యక్తులపై తీవ్రమైన చట్టాలను ప్రయోగించడం, దీర్ఘకాలం విచారణ లేకుండానే జైళ్లలో ఉంచడం, వరుస కేసులతో వేధించడం ఒక ప్రమాదకర ధోరణిగా మారిందనే విమర్శలు దేశవ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. కానీ అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి విమర్శకులనే జవాబుదారులుగా నిలబెట్టే ప్రయత్నం జరిగితే అది రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం. రాజకీయ నాయకులు, పాత్రికేయులు, మేధావులు, విద్యార్థి నాయకులు, రైతు ఉద్యమకారులు, సామాజిక కార్యకర్తలు, యూట్యూబ్ వ్యాఖ్యాతలు, మానవ హక్కుల కార్యకర్తలు వీరిలో ఎవరైనా ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన వెంటనే దేశద్రోహం, తీవ్రవాద అనుబంధాలు, ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి తీవ్రమైన ఆరోపణలు మోపడం సాధారణ ఘటనగా మారిందన్న ఆందోళన అనేక వర్గాల నుంచి వ్యక్తమవుతోంది.

ప్రత్యేకంగా చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) వినియోగంపై దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చ కొనసాగుతోంది. ఈ చట్టం అసలు ఉద్దేశం దేశ భద్రతకు నిజమైన ముప్పుగా నిలిచే ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడమే. అయితే మానవ హక్కుల సంస్థలు, న్యాయవాదులు, మాజీ న్యాయమూర్తులు చాలాకాలంగా చేస్తున్న విమర్శ ఏమిటంటే, ఈ చట్టాన్ని విచారణ పూర్తికాకముందే వ్యక్తులను సంవత్సరాల తరబడి నిర్బంధించడానికి ఒక సాధనంగా ఉపయోగిస్తున్నారనేది. జాతీయ నేర గణాంకాల వివరాలు, స్వతంత్ర అధ్యయనాలు కూడా ఒక విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. యూఏపీఏ కింద నమోదైన కేసుల్లో శిక్షల శాతం చాలా తక్కువగా ఉన్నప్పటికీ, బెయిల్ పొందడం అత్యంత క్లిష్టంగా మారుతోంది. అంటే చివరకు నిర్దోషిగా బయటపడినా, అంతకుముందు అనుభవించిన జైలు జీవితం ఒక శిక్షగానే మిగిలిపోతోంది.

దేశద్రోహ చట్టం విషయంలో కూడా న్యాయస్థానాలు పలుమార్లు కీలక వ్యాఖ్యలు చేశాయి. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడం దేశద్రోహం కాదని, ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో సహజ హక్కేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వం అంటే దేశం కాదు. అధికార పార్టీ అంటే రాజ్యాంగం కాదు. పాలకులను విమర్శించడం ద్వారా దేశాన్ని అవమానించినట్లు భావించడం ప్రజాస్వామ్య అవగాహనకే విరుద్ధం.

ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల్లో చోటుచేసుకున్న కొన్ని ఘటనలు ఈ ఆందోళనను మరింత బలపరుస్తున్నాయి. ఒక సభలో చేసిన ప్రసంగం, సామాజిక మాధ్యమంలో చేసిన వ్యాఖ్య, ప్రభుత్వ విధానాలపై వ్యక్తం చేసిన అసమ్మతి ఆధారంగా వరుసగా వివిధ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేయడం, ఒక కేసులో బెయిల్ వచ్చిన వెంటనే మరో కేసులో అరెస్టు చేయడం వంటి పరిణామాలు న్యాయ ప్రక్రియనే శిక్షగా మార్చేస్తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. విచారణకు ముందే వ్యక్తిని మానసికంగా, ఆర్థికంగా కుంగదీయడమే అసలు లక్ష్యంగా కనిపిస్తోందనే అభిప్రాయం పెరుగుతోంది.

ఇక్కడ మరో తీవ్రమైన ప్రశ్న కూడా ఎదురవుతోంది. చట్టం అందరికీ సమానంగా అమలవుతోందా? అధికారానికి అనుకూలంగా మాట్లాడేవారికి ఒక న్యాయం, వ్యతిరేకంగా మాట్లాడేవారికి మరో న్యాయం అమలవుతోందా? మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినవారిపై చర్యలు తీసుకోవడంలో కనిపించే నిర్లక్ష్యం, అదే సమయంలో ప్రభుత్వాన్ని విమర్శించిన వారిపై అత్యంత కఠిన చట్టాలను ప్రయోగించడంలో కనిపించే వేగం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.

న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేది కేవలం చట్టాల లేమి వల్ల మాత్రమే కాదు. ఉన్న చట్టాలను ఎంపిక చేసి వక్రీకరించి అమలు చేస్తున్న విధానాలలే కారణం అవుతాయి.

పోలీసు వ్యవస్థ ప్రజాస్వామ్యానికి వెన్నెముక. అది అధికార పార్టీకి అనుబంధ సంస్థ కాదు.



రాజ్యాంగానికి విధేయంగా పనిచేయాల్సిన పోలీసు యంత్రాంగం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వ్యవహరిస్తోందనే అభిప్రాయం బలపడితే దాని మూల్యం మొత్తం సమాజమే చెల్లించాల్సి వస్తుంది. ఒకసారి ప్రజలు పోలీసు వ్యవస్థ నిష్పాక్షికతను నమ్మడం మానేస్తే, చట్ట పాలన పునాదులే కదిలిపోతాయి.

అధికారంలో ఉన్నవారు ఒక విషయం మరచిపోకూడదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం, భావప్రకటన స్వేచ్ఛ, పౌర హక్కుల గురించి గొంతెత్తిన నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత అదే హక్కులను కాలరాస్తే ప్రజలు గమనించకుండా ఉండరు. చరిత్ర చెబుతున్న ఒకే ఒక్క సత్యం ఏమిటంటే, అణచివేతతో ఏ ప్రభుత్వమూ శాశ్వతంగా నిలబడలేదు. ప్రజల అసంతృప్తిని పోలీసు కేసులతో అణచివేయాలని ప్రయత్నించిన ప్రతి పాలక వర్గం చివరకు ప్రజాస్వామ్య తీర్పు ముందు తలవంచక తప్పలేదు.

ప్రభుత్వం ఎదుర్కోవాల్సిన అసలు సమస్యలు ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్నాయి. ఉపాధి, వ్యవసాయం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, విద్య, వైద్యం, సామాజిక భద్రత ఇవే ప్రజల రోజువారీ ఆందోళనలు. వాటికి సమాధానాలు ఇవ్వాల్సిన ప్రభుత్వాలు తన శక్తి, సామర్థ్యాలను సమస్యల పరిష్కారం కోసం కాకుండా ప్రశ్నలు సంధించిన విమర్శకులపై కేసులు నమోదు చేయడంలో ఖర్చు చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారం కావు. విమర్శను అణచివేయడం వల్ల అసంతృప్తి మాయమవదు; అది మరింత లోతుగా వ్యాపిస్తుంది.ఏదో సమయంలో ఉప్పెనలా మారుతుంది.అప్పుడు అధికార మందంతో ఊగిపోతూ డైలాగులు చెప్పేవారు...ప్రజాగ్రహపు వెల్లువలో కొట్టుకు పోతారు.

భారత రాజ్యాంగం పౌరులకు కేవలం ఓటు హక్కు మాత్రమే ఇవ్వలేదు. ప్రశ్నించే హక్కు, అసమ్మతి వ్యక్తం చేసే హక్కు, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా ఇచ్చింది. ఇవన్నీ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటనలో గుర్తింపు పొందిన ప్రాథమిక స్వేచ్ఛలే. వాటిని పరిమితం చేయడం అంటే ఒక వ్యక్తిని మాత్రమే కాదు, ప్రజాస్వామ్య ఆత్మను శిక్షించడం. ప్రభుత్వాలు మారుతుంటాయి. రాజకీయ పార్టీలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ రాజ్యాంగం శాశ్వతం. అధికారాన్ని నిలబెట్టేది భయం కాదు, ప్రజల విశ్వాసం. విమర్శలను వినగలిగిన ప్రభుత్వమే బలమైన ప్రభుత్వం. ప్రశ్నించే గొంతును దేశద్రోహంగా చిత్రీకరించే ప్రభుత్వం చివరకు ప్రజాస్వామ్యాన్నే బలహీనపరుస్తుంది. అందుకే పాలకులు గుర్తుంచుకోవాల్సిన చివరి హెచ్చరిక ఒక్కటే---ప్రశ్నించే పౌరులను శత్రువులుగా చూసే రోజు నుంచి ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది; రాజ్యాంగాన్ని బలహీనపరిచే ప్రతి అడుగు చివరకు అధికారాన్నే కూలదోస్తుంది.





అజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



కౌషిక్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



రవీందర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# భవిష్యత్తులో ఎల్కతుర్తి మరింత అభివృద్ధిలో ముందంజ



జనసైన్యం సిటి

ఎల్కతుర్తి జంక్షన్ వద్ద మడిపల్లి ఎల్కతుర్తి జంక్షన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం భవిష్యత్తులో అభివృద్ధిలో మరింత ముందంజలో నిలుస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి జంక్షన్ వద్ద మడిపల్లి నుండి ఎల్కతుర్తి జంక్షన్ వరకు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ. 13 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, కుడా వైస్ చైర్‌పర్సన్ & హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీలతో కలిసి సోమవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామాలకు మండల కేంద్రానికి రహదారి అనుసంధానం ( కనెక్టివిటీ) పెరుగుతుందన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రానికి కోర్టు, విద్యుత్ ఉపకేంద్రం, తహసీల్దార్ కార్యాలయాలు వస్తున్నాయన్నారు. తద్వారా ఎల్కతుర్తి మరింత అభివృద్ధిని భవిష్యత్తులో సాధిస్తుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రహదారి నిర్మాణానికి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్డు నిర్మాణం కావాలని నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు దృష్టికి తీసుకువచ్చారని, దీంతో రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రహదారి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి కావాలని సూచించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రహదారి నిర్మాణంతో కనెక్టివిటీ పెరిగి గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా సీపీవో అజిత్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎల్కతుర్తి నుండి దామెర వెళ్లే ప్రధాన రహదారిని మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు.

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి సర్పంచ్ లావణ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, ఉప సర్పంచ్ రాజు, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ ప్రసాదరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలి




జనసైన్యం సిటి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ గారికి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్. కరీంనగర్ జిల్లాలో సుమారు 200 పైగా కార్మికులు జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీలో ఆన్లైన్లో పేర్లు నమోదు లేకుండా ఏళ్ల తరబడిగా ఎంపీడబ్ల్యూ వర్కర్ గా పనులు చేస్తున్నారని, వీరికి వేతనాలు మెల్ల తరబడి బకాయి పెడుతున్నారని, కొన్ని మండలాలలో రెండు నెలల నుండి 18 -20 నెలల వరకు బకాయి ఉన్నాయని. గ్రామస్థాయిలో గతంలో ప్రత్యేక అధికారుల పాలనలో ఇప్పుడు పాలకవర్గాలు ఏర్పడి సర్పంచులు వచ్చినంక కూడా వేతనాలు చెల్లించడం లేదని, వేతనాలు అడుగుతే ఇష్టమైతే చేయండి లేకపోతే వెళ్ళండి అని వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు.జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలో ఉన్న పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని అలాగే నెలల తరబడిగా బకాయి ఉన్న ఆన్లైన్లో పేర్లు లేని నమోదు కాని కార్మికుల వేతనాలు కూడా వెంటనే చెల్లించాలని, లేదంటే క్షేత్రస్థాయిలో, మండలాలు గ్రామాల వారిగా యూనియన్ గా ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామస్థాయి కార్యదర్శులు సర్పంచులు కుమ్మక్కై ఎక్స్ట్రా కార్మికులకు చెల్లించాల్సిన డబ్బులను ఇతరత్రా చర్యలకు మళ్లింపు చేసి, అక్కడ నుండి రావాలి, ఇక్కడ నుండి రావాలి పైనుండి వస్తాయని, ప్రభుత్వమే చెల్లిస్తుందని, కుంటి సాకులు చెప్పి కార్మికులను నానా ఇబ్బందులకు గురి చేస్తూ ఆర్థికంగా మానసికంగా వేధిస్తున్నారని తెలిపారు. కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అలాగే, ముఖ్యమంత్రి గారు చెప్పినట్టు పంచాయతీ కార్మికులకు ఒకటో తేదీన వేతనాలు అందుతాయని మాటల వరకే పరిమితమైందని ఈరోజు ఆరవ తేదీ అయిన గ్రామపంచాయతీ కార్మికులకు జిల్లాలో ఎక్కడ కూడా గ్రామపంచాయతీలో జీతాలు చెల్లించలేదని, మళ్లీ పాత పద్ధతిలోనే చెక్కులేసి కార్మికులను తిప్పిస్తున్నారని, ఇప్పే 9500 వేతనం ప్రతినెల 10వ తేదీ లోపు కార్మికుల అకౌంట్లో పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులను ఆదేశించాలని,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ అధ్యక్షులు రాచర్ల మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు, ఎలకపల్లి సారయ్య, రుద్రారపు నాంపల్లి, గాజర్ల రాజు, వద్దూరి లక్ష్మీనారాయణ, మైస లక్ష్మి, కోయడ సమ్మయ్య,ములుగురి ప్రేమ్ కుమార్, మరియు వివిధ మండల కార్మికులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి



జనసైన్యం సిటి

ఆమ్ ఆద్మీ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సర్దార్ రణధీర్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ప్రజావాణిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా గకి ప్రైవేటు విద్యా సంస్థల దోపిడి పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది, సర్దార్ రణధీర్ సింగ్ రాణా మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా లో వున్న ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని అలాగే కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు లక్షల లక్షలు ఫీజులు తీసుకుంటున్నారని దానితోపాటు పాఠ్యపుస్తకాలు ఇతర వస్తువులన్నీ మా దగ్గరే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళన గురి చేస్తున్నారని అన్నారు. ఇది చూసినా కూడా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. విద్యాహక్కు చట్టాన్ని ఏ ఒక్క పాఠశాల అమలు చేయడం లేదని పేద విద్యార్థులకు 25 శాతం ఫీజు రాయితీ ఇవ్వడం లేదు అని ఫీజు రాయితీ గురించి అడిగితే చదివిస్తే మా పాఠశాలలో చదివియండి. లేకపోతే వేరే పాఠశాలకు తీసుకెళ్లండి అని విద్యార్ధ పద్ధతితో మాట్లాడుతున్నారని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు కుమ్మక్కయ్యారని అని ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రలో నుంచి మేలుకొని ప్రత్యేకమైన కమిటీని వేసి ఇజాజా ,వీజులా , తో ప్రవేట్ పాఠశాల తనిఖీ చేయించాలన్నారు. లోపాలు ఏర్పడితే పాఠశాల పర్మిషన్ రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు . జిల్లాలో విద్యావ్యవస్థను సక్రమంగా నడపాలని లేకపోతే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ఉద్యమాలు చేస్తామని సర్దార్ రణధీర్ సింగ్ రాణా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి సాదిక్ జిల్లా ఉపాధ్యక్షులు దినేష్ తదితరులు పాల్గొన్నారు .

## లయన్స్ క్లబ్ ద్వారా ఘనంగా వరల్డ్ జునోసిస్ డే వేడుకలు




ప్రపంచ పశు సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా జిల్లా పశు వైద్యశాల కరీంనగర్ లో గల డాక్టర్ నరేష్ A D మరియు డాక్టర్ వినోద్ కుమార్ A D మరియు డాక్టర్ లింగారెడ్డి V H O గార్లను లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ టవర్ అధ్యక్షులు లయన్ రంగురాజు ప్రధాన కార్యదర్శి లయన్ నూనె వీర భాస్కర్ కోశాధికారి లయన్ మండలోజు విజయకుమార్ వారిని సన్మానించడం జరిగినది అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ ఉన్న జంతువులు మరియు పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉంచుకోవాలి అది మనందరి బాధ్యత అని వారు తెలిపినారు మరియు గ్రామాల్లో పశుసంపద అనేది ప్రతి సంవత్సరం తగ్గుతూ ఉంది అందుకుగాను తగు చర్యలు తీసుకోవాలని అవేర్నెస్ ప్రోగ్రాములు నిర్వహించాలని వారు కోరినారు అందుకుగాను తమ వంతు సహాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు . వారిని సన్మానించిన అనంతరం స్థానిక శర్మ నగర్ లో గల ప్రెసిడెన్సి స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు కుక్క కాటు వలన కలిగే వ్యాధులు అవి కరవకుండా తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు మరియు కరిస్తే తగిన వ్యాక్సిన్లు వేసుకోవడం గురించి అవేర్నెస్ ప్రోగ్రాం ను ఆ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది . ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ టవర్ అధ్యక్షులు లయన్ రంగురాజు ప్రధాన కార్యదర్శి లయన్ నూనె వీరభాస్కర్ కోశాధికారి లయన్ మండ లోజు విజయకుమార్ మరియుప్రెసిడెన్సీ స్కూల్ యాజమాన్యం జయశ్రీ మేడం గౌతమ్ సార్ పాల్గొనడం జరిగింది.

## అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు బెస్ట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ అవార్డు

**జనసైన్యం సిటి**

అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ & పీజీ కళాశాలకు "బెస్ట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్" ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు - 2026 లభించింది. కళాశాల తరఫున చైర్మన్ శ్రీ వూటుకూరి రవీందర్ రెడ్డి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును 04 జూలై 2026న ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని గురుగ్రామ్‌లో ఉన్న హోటల్ లెమన్ ట్రీలో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డ్స్-2026 కార్యక్రమంలో స్వీకరించారు. ACS (Adreneur Consultancy Solutions) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవార్డు కార్యక్రమంలో 1983 ప్రపంచకప్ విజేత, మాజీ భారత క్రికెట్ జట్టు సభ్యుడు, మాజీ బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్ శ్రీ సందీప్ పాటిల్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ భారత హై కమిషనర్ అంబాసిడర్ సంగీతా బహదూర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉత్తమ ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించడం, పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించడం, కెరీర్ మార్గదర్శకత్వం ద్వారా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ & పీజీ కళాశాల అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్‌కు చెందిన అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ & పీజీ కళాశాలకు అందజేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ వూటుకూరి రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ అవార్డు అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ & పీజీ కళాశాల . విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ కెరీర్ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అదే అంకితభావంతో ముందుకు సాగుతామని ,



నాణ్యమైన విద్య, అత్యుత్తమ ప్లేస్‌మెంట్లు మరియు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి జాతీయ స్థాయిలో లభించిన మరో గొప్ప గుర్తింపు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ & పీజీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు శ్రీ వూటుకూరి రవీందర్ రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## పార్టీకి విధేయుడుగా,ప్రజా పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించిన వ్యక్తి వెంకన్న.



**జనసైన్యం సిటి**

చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు దొంతరవేని వెంకన్న కమ్యూనిస్టు పార్టీ కి అంకిత భావంతో పనిచేస్తూ విధేయుడుగా,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించేవాడని సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు.గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన వెంకన్న కుటుంబాన్ని చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పరామర్శించారు.వెంకన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ వెంకన్న పార్టీ పట్ల,సైద్ధాంతిక అవగాహన కలిగించుకొని మండలంలో,గ్రామంలో సిపిఐ బలోపేతం కోసం కృషి చేసాడని,గ్రామ శాఖ కార్యదర్శిగా,జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పార్టీ అప్పగించిన పనిని తూచా తప్పకుండా అమలు చేసేవాడని,నిరంతరం పార్టీ బలోపేతం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి వెంకన్న అని, నీతి నిజాయితీగా,అంకిత భావంతో ఉండేవాడని,అలాంటి నాయకుడు మృతి చెందడం అత్యంత బాధాకరమని వెంకన్న మృతి సిపిఐకి తీరని లోటని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వెంకటరెడ్డి తెలిపారు. పరామర్శించిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు తెరాల సత్యనారాయణ సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ,ముద్రకోల రాజయ్య,శాఖ కార్యదర్శులు మంద ఎల్లయ్య, ఎం.డి ఉస్మాన్ పాషా,ఎలగందుల రాజు , సిపిఐ మండల నాయకులు తాళ్ళపెల్లి చంద్రయ్య, బందెల శ్రీనివాస్,సింగిరెడ్డి బాల్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు కాల్వ నర్సయ్య యాదవ్.




శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులకు, గిట్టుబాటు ధరల కోసం కాల్వ నర్సయ్య యాదవ్ నిర్వహించిన పోరాటాలు కార్మికుల, కర్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, ఎవ్వరికి ఎక్కడ ఆపద వచ్చినా ఆపన్న హస్తం అందించే మానవత్వం గల మహోన్నతమైన వ్యక్తి కాల్వ నర్సయ్య యాదవ్ అని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. సోమవారం కరీంనగర్ నగరం 6వ డివిజన్ బొమ్మకల్ లో కాల్వ నర్సయ్య యాదవ్ 7వ వర్ధంతి కార్యక్రమం ఆయన స్థూపం వద్ద జరిగింది. లారీ అసోసియేషన్ ఆఫీసు బైపాస్ రోడ్డు చౌరస్తా వద్ద నర్సయ్య యాదవ్ విగ్రహానికి అలాగే చిత్ర పటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కాల్వ నర్సయ్య యాదవ్ హమాలీ కార్మికునిగా ఆయన ప్రస్థానం మొదలు పెట్టి ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన హమాలీ సంఘంలో చేరి కార్మికుల హక్కుల కోసం,వేతనాల పెంపు కోసం పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక నాయకుడిగా ఎదిగాడని,ఉమ్మడి జిల్లాలో అనేక కార్మిక సంఘాలను నెలకొల్పి వారిని చైతన్య పరుస్తూ,కార్మిక చట్టాలను కాపాడడం కోసం,వేతనాల పెంపు కోసం అహర్నిశలు పనిచేసేవాడని,సిపిఐ లో గ్రామ స్థాయి కార్యదర్శి నుండి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎదిగాడని,ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించిన యోధుడని, కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ లో సిపిఐ పార్టీ నిర్మాణాన్ని ప్రారంభించి నియోజకవర్గం మొత్తం పార్టీ విస్తరించడానికి ఆయన ఎంతో కృషి చేశాడని,రాష్ట్రంలో గొర్రెల,మేకల పెంపకం వృత్తిదారుల సంఘం స్థాపనలో కీలక భూమిక పోషించాడని,గొర్రెల,మేకల పెంపకం దారుల సమస్యలపై,రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేశాడని వారి హృదయాల్లో కూడా నర్సయ్య యాదవ్ చిరస్థాయిగా నిలిచిన గొప్ప వాడని,ఆయన ఆశయాలను,లక్ష్యాలను నెరవేర్చాడని నేటి తరం కార్మికులు,కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు కృషి చేయాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కాల్వ నర్సయ్య యాదవ్ కమ్యూనిస్టు పార్టీ నేతగా,కార్మిక నేతగా ఉమ్మడి జిల్లాలో కార్మికుల కోసం,కర్షకుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని,పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పరితపించే వాడని,ఎవరైనా ఆపదలో ఉండి ఆయన సహాయం కోసం వెళితే వీలైనంత సహాయం చేసి అపన్న హస్తం అందించే మంచి గుణమున్న మహానీయుడని అన్నారు. ఈ ప్రాంతంలో కార్మికులు అధికంగా ఉన్నందున ఆయన జ్ఞాపకార్థం కార్మిక భవనం నిర్మించి నర్సయ్య యాదవ్ భవన్ గా పేరు పెట్టుకుంటే సముచిత గౌరవంగా ఉంటుందని,భవన్ నిర్మాణానికి ప్రభుత్వ భూమిని ఇప్పించేందుకు స్థానిక కార్పొరేటర్ కృషి చేయాలని శ్రీనివాస్ కోరారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు బోయినీ అశోక్,పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ,నలువాల సదానందం,కుటుంబ సభ్యులు కాల్వ లక్ష్మీ,శ్రీనివాస్,నవీన్ ,జ్యోతి,మల్లేశం, గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్,సిపిఐ,ఏఐటీయూసీ జిల్లా నాయకులు జంగ తిరుపతి,సాయవేణి రాయమల్లు,తంగెళ్ళ సంపత్,ఆవునూరి రమేష్, కడారి భీరయ్య,జక్కుల ఆగయ్య, చిగుళ్ల శ్రీనివాస్, అల్లేపు రాజు,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెడ్ వాల్ నిర్మాణం చెయ్యద్దు..!



**జనసైన్యం సిటి**

నిర్మల్-జగిత్యాల జిల్లా లో గోదవరి నది పైన మామెడ మండలం లోని పోన్ కల్ - ములరాంపుర్ ఇబ్రహింపట్నం మండలం లో నిర్మాణం చెసిన సదర్ మాటు క్రింద గంగనాల కు వచ్చే పాయలో సెడ్ వాలస (అడ్డుకట్ట)ను నిర్మాణం చెయ్యద్దని కోరుతు సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, నిటిపారుదల శాఖ ఈఈ సురేష్ కు ఇబ్రహింపట్నం,మల్లపుర్ మండలం లోని 9 గ్రామలకు చెందిన రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా 6 వేల.ఎకరాల కు సాగునీటి సమస్య తలెత్తకుండా చుడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు తరి రామనుజం, తోట రమేష్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి మురళి,ఎల్ల శ్రీనివాస్ అయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితం స్ఫూర్తిదాయకం



**జనసైన్యం సిటి**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తిదాయకమని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు . సోమవారం రోజున కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కన్వీనర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూఅఖండ భారతం కోసం:"ఒకే దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రధాన మంత్రులు ఉండకూడదన్నది శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలంగా నమ్మిన సిద్ధాంతం. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.ముఖర్జీ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, అసాధారణమైన విద్యావేత్తగా, జాతీయవాదిగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. నేటి తరం యువత శ్యాంప్రసాద్ ముఖర్జీ త్యాగాలను, దేశం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తుచేసుకోవాలని, ఆయన చూపిన బాటలో పయనించి దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



శంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



రమేష్ పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రీనిధి కి జన్మదిన శుభాకాంక్షలు

# బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి




హుస్నాబాద్ మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అయోధ్య లో రామ జన్మభూమి నిర్మాణం జరగాలనీ శిలాన్యాసం రాజీవ్ గాంధీ వేశారు..
భారతదేశ ప్రజలు హిందువుల విశ్వాసం అయోధ్య లో రామ మందిరం కోసం ఎంతో మంది డొనేషన్లు ఇచ్చారు..
అయోధ్య రామమందిరం లో కోట్ల రూపాయల అవినీతి జరిగింది.. దీనిని అయోధ్య ప్రజలు ముందుగానే గమనించారు..రాముని పేరు మీద ,అక్షింతలు పేరు మీద ఓట్లు అడుక్కునే వీళ్ళకు అయోధ్య లో ఓడగొట్టారు ..
దీనిపై బీజేపీ స్పందించాలి..దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి..దేవుని పేరు మీద అక్షింతలు పేరు తో రాజకీయానికి వాడుకున్నారు.. పెద్ద ఎత్తున డబ్బులు దొంగతనం చేసి అవినీతికి పాల్పడ్డారు..తెలంగాణ బీజేపీ నేతలు స్పందించాలి..
అయోధ్య ట్రస్ట్ ప్రధాని మోడీ, అమిత్ షా,ముఖ్యమంత్రి గారికి సన్నిహితులు వారు ఎందుకు స్పందించడం లేదు..హుండీ లు కొల్లగొట్టారు..రాముని పేరు మీద దేశ వ్యాప్తంగా వసూలు చేసిన చందాలు ఎత్తుకొని పోయారు..ఇక్కడ ప్రతి ఊర్లో అక్షింతలు పంచి ఓట్లు అడిగారు.. మీకు రామునికి వ్యతిరేకం కాదు.. మేము శ్రీరాముడి కళ్యాణం లో పాల్గొంటాం..ఇల్లంతకుంట రామాలయంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ప్రారంభించిన బోజన కార్యక్రమం ఇప్పటికీ నడుస్తుంది..రామాలయం పై బీజేపీ పెద్దలు స్పందించాలి...భక్తి పేరు మీద రాముని పేరు మీద రాజకీయాలు చేసే వారు మాట్లాడాలి.అక్కడ జరిగిన దానిపై పొరపాటు అని దేశ ప్రజలకు క్షమాపణలు అడగాలి..
రామ జన్మభూమి అయోధ్య ఆలయంలో సొమ్ములు దొంగిలించడంపై హిందువులు అందరికీ అవమానం..
దేవుడి పేరు మీద జరిగిన స్కాం.. దేవుడి స్కాం కి వాడుకున్న పార్టీ బీజేపీ .మజ్లిస్ పేరు తీయంది కిషన్ రెడ్డి బతకడు..కిషన్ రెడ్డి గెలవాలంటే మజ్లిస్ ను తిట్టాలి ఇది వారి రాజకీయాలు..
రాష్ట్రంలో ఓటరు సవరణ ప్రక్రియ జరుగుతుంది.ఓటరు సవరణ ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైంది..ప్రతి ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాలు చేరాయి..ఎశ్రీఖ లు ఎశ్రీశీ లతో సమన్వయం చేసుకుంటూ అర్హత కలిగిన ఒక ఓటు కూడా మిస్ కాకుండా చూడాలి.నేను స్వయంగా ఏడు మండలాలు ప్రత్యక్షంగా తిరిగాను..మా పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చాం...హైదరాబాద్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో sir పై ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగింది..
ఓటరు సవరణ ప్రక్రియ విజయవంతంగా జరగాలి.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చిరస్మరణీయం




బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ధర్మపురి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో విశిష్ట నాయకుడిగా, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా నిలిచారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమాన హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సామాజిక సమానత్వం, అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బదిలీ విషయంలో అధికారుల జాప్యంపై నిరసన

**జనసైన్యం సిటి**



కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పరిపాలనా బాధ్యతల బదిలీ విషయంలో అధికారుల జాప్యంపై నిరసన - కోర్టు ఆదేశాల అమలుకు డిమాండ్.
కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్‌కు సంబంధించి తెలంగాణ కోఆపరేటివ్ ట్రిబ్యునల్, వరంగల్ వారు జారీ చేసిన కీలకమైన ఉత్తర్వుల అమలు కోసం నేను జిల్లా సహకార అధికారికి, అదనపు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్‌కు మరియు బ్యాంకు సీఈఓ గారికి వినతి పత్రాలను సమర్పించాను.కోర్టు ఉత్తర్వుల సారాంశం:
తెలంగాణ కోఆపరేటివ్ ట్రిబ్యునల్, వరంగల్ వారు I.A. No. 163 of 2025 మరియు I.A. No. 166 of 2025 కేసులలో 01-07-2026న జారీ చేసిన ఆదేశాల ప్రకారం:నవంబర్ 1, 2025న ప్రకటించిన ఎన్నికల ఫలితాలపై కోర్టు 'స్టే' విధించింది.ఈ తీర్పుతో, జూలై 2వ తేదీ నుండి ఎన్నికైన ఆ పాలకవర్గం బ్యాంకు కార్యకలాపాల్లో పాల్గొనడానికి ఎటువంటి హక్కు లేదు.వివాదాస్పద ఎన్నికలకు ముందు ఉన్న 'పర్సన్ ఇన్ ఛార్జ్' (PIC) కమిటీయే బ్యాంకు యొక్క రోజువారీ కార్యకలాపాలను నిర్వహించాలని కోర్టు స్పష్టంగా ఆదేశించింది.కోపరేటివ్ యాక్ట్ ప్రకారం, ఒక పాలకవర్గం గడువు ముగిసినా లేదా కోర్టు ఆదేశాల ద్వారా తొలగించబడినా, మరుక్షణమే కోర్టు నిర్ణయించిన కమిటీకి బాధ్యతలు అప్పగించాలి. బ్యాంకు పరిపాలన ఒక్క రోజు కూడా పాలకవర్గం లేకుండా, బాధ్యతారహితంగా ఉండకూడదు. ఇది చట్టవిరుద్ధం.కోర్టు ఆదేశాలను మరియు సహకార చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తూ బాధ్యతలను అప్పగించడంలో జాప్యం చేయడం సరైనది కాదు. బ్యాంకు పాలన నిరాటంకంగా సాగడానికి మరియు చట్టబద్ధతను కాపాడడానికి, పాత కమిటీ (PIC)కి తక్షణమే బాధ్యతలను అప్పగించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. కోర్టు ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా.

# అనారోగ్య పొగాకు వాడకం నియంత్రించడానికి భారీగా పన్నులు విధించడమే మార్గమా?



వడ్డేపల్లి మల్లేశం

అనారోగ్య పొగాకు వాడకం నియంత్రించడానికి భారీగా పన్నులు విధించడమే మార్గమా?అవునులే!! దానితో పాటు ప రిణా మాలను అవగతం చేయించటం కూడా కీలకమే. గాయం కాకుండా క్రూర విషజీవిని అంతం చేయలేం కదా.

విషం అని తెలిసిన అమృతంలా తాగు తున్నారు. కూల్ డ్రింక్స్ లో హానికారక పదార్థాలు ఉన్నాయని తెలిసినా ప్రభుత్వం అనుమతి స్తుంది ప్రజలు సే విస్తున్నారు. ప్రాణాంతక క్యాన్సర్, శ్వాసకోశ, గుండె వ్యాధుల బారిన పడతారని హెచ్చరించినా, సిగరెట్ బీడీ డబ్బాలపైన రాసి పెట్టినా కూడా వాటిని పీలుస్తూ చుట్టుపక్కలున్న జనాన్ని వాతావరణాన్ని కూడా కలుషితం చేయడానికి గాలిలోకి పొగ విడుదల చేస్తున్నారంటే ఈ మానవ సమాజం ఎటుపోతున్నది? ఆలోచన అవగాహన లేక నా? లేక నిర్లక్ష్యమా? దీని వెనుక ప్రభుత్వం యొక్క ప్రోత్సాహం ఉత్సాహం లావాపేక్ష లేదంటారా? సంక్షేమ రాజ్యంలో ప్రభుత్వాలు కేవలం సేవా దృక్పథంతో వ్యవహరించాలి కానీ లాభాపేక్షతో కాదు. ఇది కనీస మైనటువంటి ప్రజాస్వామి క సూత్రం. ఈ సూత్రాన్ని ప్రభుత్వాలు ఏనాడో పక్కనబెట్టి మద్యపానం ధూమపానం డ్రగ్స్ వీటితో పాటు క్లబ్బులు పబ్బులు ఈవెంట్లను కూడా చట్టబద్ధంగా మార్చి విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నది లాభా పేక్షతోనేనా? ప్రభుత్వాలకు నిధులు తప్ప ప్రజల కన్నీళ్లు పట్టవా ?

ప్రభుత్వాల కంటి తుడుపు చర్యలు:-

అంతర్జాతీయ స్థాయిలో( నో స్మోకింగ్ డే) పొగాకు వ్యతిరేక దినం పేరుతో ప్రపంచంలోని అనేక దేశాలు 31 మే రోజున ఉత్సవాలు నిర్వహించుకోవడం సాంప్రదాయంగా చూస్తూ ఉన్నాం .ధూమపానం యొక్క దుష్ప్రభావాలు, పొగాకు వాడకంలోని దుర్గుణాలు, అనారోగ్య హేతువులు, అనాదిగా ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న తీరు, ప్రపంచంలోని కొన్ని దేశాల ఒత్తిడి మేరకు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ ఔనా 1987లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినాన్ని ప్రకటించడం వెనుక ఎన్ని కన్నీటి గాథలో? ఎన్ని జీవులు నేలరాలి నాయో? అదంతా సమీక్షించుకుంటే అంతులేని విషాద గాథ కాదా? కానీ ప్రపంచవ్యాప్తంగా ఒక నిర్ణయానికి వచ్చి ప్రపంచ సంస్థ ఒక హెచ్చరికగా నిర్ధారణ చేస్తే కూడా 1987 నుండి అంత పెద్ద మార్పు లేనట్లు, పొగాకు వినియోగం విచ్చలవిడిగా కొనసాగుతున్నట్లు, అనివార్యమైన పరిస్థితుల్లో ప్రభుత్వాలు భారీగా పన్ను లను విధించడం ద్వారా చేతులు దులుపుకున్నట్లు మాత్రమే మనకు అర్థం అవుతున్నది. ధూమపానం విష ఫలితాలను ప్రజల్లో ప్రచారం చేయడం, ఆ వైపు ప్రజలు కన్నెత్తి చూడకుండా అడ్డు కోవడం, ఆ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించడం, పెద్ద ఎత్తున ర్యాలీలు ఊరేగింపులు సభలు సమావేశాల ద్వారా చైతన్యం తీసుకురావడం నేపథ్యంగా ఈ దినోత్సవం ఏర్పడినప్పటికీ ఆ తదనంతర కాలంలో మొక్కుబడిగా మాత్రమే కొనసాగుతున్నట్లు మనకు అనేక గణాంకాల ద్వారా అర్థమవుతుంది. "" తాత్కాలిక ఆనందం తృప్తి ఉల్లాసం కోసం విలువైనటువంటి మానవ శరీరాన్ని మృత్యువుకు అర్పణ చేయడం అంటే తన కనీస కర్తవ్యాన్ని, మానవతా దృక్పథాన్ని, సామాజిక బాధ్యతను విస్మరించడమే అవుతుంది." ముఖ్యంగా క్యాన్సర్, గుండె ఆరోగ్యం చెడిపోవడం, శ్వాసకోశ వ్యాధులను ముంచెత్తి మానవ జీవితాన్ని దుర్భరం చేస్తున్నటువంటి పొగ తాగే అలవాటును కనీసం గానైనా కట్టడి చేయడం కోసం అనివార్యమైన పరిస్థితులలో ప్రభుత్వాలు వాటి వినియోగం పైన భారీగా పన్నులు వేయడానికి పూనుకోవడం ఒక రకంగా శుభ పరిణామమే.కానీ ఈ అలవాటుకు బానిసలైన వాళ్లు భారీగా ఆదాయాన్ని కోల్పోవడంతో పాటు కొనుగోలు శక్తి సన్నగిల్లడంతో లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్న సందర్భంగా ఈ విష పరిణామా న్ని ప్రపంచవ్యాప్తంగా మనం అర్థం చేసుకోవాలి. అంతేకాదు ముఖ్యంగా మగవాళ్ళు ఈ అలవాటుకు బానిసలై కుటుంబ సభ్యుల ఒత్తిడిని కూడా లెక్కచేయకుండా అతిగా వినియోగిస్తున్న కారణంగా లక్షలాది ప్రాణాలు గాలిలో కలిస్తే ఆ కుటుంబాలు వీధిన పడుతున్న విషయం కుటుంబ సభ్యులు, ప్రభుత్వాలు, సామాజిక ప్రజా సంఘాలు మరిచిపోతే ఎలా? ఇదే సందర్భంలో ప్రభుత్వాలను పొగాకు వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని ఎందుకు డిమాండ్ చేయలేకపోతున్నారు?"" పొగాకు ఆకు సేకరణ పొగాకు పండించిన రైతులకు అధిక ధరలు ఒక దశలో పెద్ద ఎత్తున డిమాండ్ చేసిన సందర్భాలు మనకు గుర్తుండే ఉంటాయి. కానీ ఆ డిమాండ్లు ఆరోగ్య కోణంలో సరైన వి కావు. కొన్ని పేద కుటుంబాలు అనివార్యంగా పొగాకు ఉత్పత్తులపై ఆధారపడితే పాలకులు




సామాజిక చింతన కలవారైతే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి కానీ మనుషులను చంపే ఉపాధి కల్పించడం అంటే ప్రభుత్వాలు మానవత్వాన్ని మరుగున పడేయడమే అవుతుంది.""

ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అనేక తీవ్ర అనారోగ్యాల బారినపడి నష్టపోతూ ఉంటే పొగాకు వినియోగం నుంచి ప్రజలను దూరం చేయడం కోసం ప్రపంచంలోని చాలా దేశాల వాళ్లు సంబంధిత పొగాకు ఉత్పత్తుల పైన భారీగా పన్ను లు వేయడం ద్వారా ప్రజల మనసులను మార్చే ప్రయత్నం చేస్తున్నారు ఇది ఒక చిట్కా మాత్రమే. దీనితో పాటు ప్రజా చైతన్య కార్యక్రమాలను కూడా స్వచ్ఛందంగా ప్రజాసంఘాలు ప్రభుత్వాలు కూడా తీసుకున్నప్పుడు మాత్రమే..... కటువుగా వ్యవహరించి శిక్షలు విధించి పంటల అనుమతిని నిషేధించినప్పుడు మాత్రమే పూర్తిస్థాయిలో పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని కట్టడి చేయడానికి అవకాశం ఉంటుంది. 2022లో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో సిగరెట్టు ప్యాకెట్ల ధరపై పన్నులు విధించిన వాటా శాతం రూపంలో ఈ క్రింది గణాంకాలను ఒక్కసారి పరిశీలన చేద్దాం.

ఫ్రాన్స్ 83.8%
యునైటెడ్ కింగ్డమ్ 83.7%
థాయిలాండ్ 81.3%
బ్రెజిల్ 8శీ.3%
సౌదీ అరేబియా 73.8%
శ్రీలంక 66.9%
భారతదేశ 57.6%
చైనా 52.2%
పాకిస్తాన్ 51.8% అమెరికా 37.4%

ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ అబ్జర్వేటరీ 2026 నివేదిక ప్రకారం పై గణాంకాలను పరిశీలించినప్పుడు ప్రజలను కట్టడి చేసే సాకుతో ప్రభుత్వాలు అదనపు ఆదాయాన్ని కూడగట్టుకోవడమేనా? వీటి ఉద్దేశం అని అనుమానం రాక మానదు.



ఏది ఏమైనా పొగ తాగే వాళ్లను కుటుంబ సభ్యులు నివారించడం హెచ్చరించడం తో పాటు ప్రభుత్వాలు పూర్తిగా వీటి ఉత్పత్తిని కూడా లేకుండా చేసినప్పుడు మాత్రమే కట్టడి అవకాశం ఉంటుంది.అదే మాదిరిగా ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే అవకాశం ఉంటుంది కనుక ప్రపంచంలోని అన్ని దేశాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి ఉమ్మడి కార్యాచరణ ద్వారా ఒక ఒప్పందానికి తీసుకు రాగలిగితే మరింత ఉత్కృష్టమైన స్థాయిలో వీటి నివారణ సాధ్యమవుతుంది. ఆరోగ్య మైనటువంటి దేశాలను ముఖ్యంగా ఆరోగ్య భారతావనిని నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుంది.



# కరీంనగర్‌లో హైకోర్టు ఆదేశాల బేఖాతరు



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరంలో హైకోర్టు ఆదేశాలకు తూట్లు పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. 2019 మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి నిర్మించిన ఒక బహుళ అంతస్తుల భవనం విషయంలో అధికారులు తీసుకున్న చర్యలను తప్పుపడుతూ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమిడి వేణు ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు...డబ్ల్యూ పి నంబర్ . 35394 ఆఫ్ 2025 (తేదీ: 20-11-2025) ప్రకారం, కళ్ళెపెల్లి బలరాజ్ అనే వ్యక్తి నిర్మించిన అక్రమ భవనంపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశిస్తే, హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు సదరు భవనాన్ని సీజ్ చేశారని తెలిపారు. అయితే, సీజ్ చేసిన రెండు మూడు రోజుల్లోలోపే కళ్లపల్లి బాలరాజ్ ఆ సీల్ తొలగించి, భవనంలోకి ప్రవేశించి నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు.కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అధికారులు సీజ్ చేసిన ఇంటిని అధికార పార్టీ అండదండలతో, ఓమంత్రి ప్రమేయంతో తొలగించి, అక్రమంగా నివాసముంటున్నారని, ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ప్రజా ప్రతినిధులు కోసం కాదు. ప్రజల కోసం అభివృద్ధి జరగాలి



**జనసైన్యం సిటి**

ఎలగందుల నుండి గన్నేరువరం వరకు బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది కానీ ఇది కేవలం మూడు ఊర్లకు మాత్రమే పని చేస్తుంది దీని ద్వారా ప్రజా ధనం దాదాపు 100 కోట్లు రూపాయల ప్రజా ధనం వృధా అవుతుంది అది పూర్తిగా రాజకీయ నాయకులు చేసుకునే వారి గ్రానేట్ వ్యాపారాలకు వారి వ్యవసాయ భూముల విలువలు పెంచుకోవడం కోసం వారి ఫామ్ హౌస్ లకు పోయే విధంగా మాత్రమే పనికి వస్తుంది. లోయర్ మానేరు డ్యాం మీద నుండి మైలారం గ్రామం నుండి కనుక ఈ బ్రిడ్జి నిర్మాణం జరుగుతే ఇది దాదాపు 100 గ్రామాల ప్రజలకు ఉపయోగ పడుతుందని ఈరోజు తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మరియు ఈ బ్రిడ్జి జెఎసి అధ్యక్షుడు సంపత్ ఉదయ్ లు కలిసి ఈరోజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, రంగరవేణి లక్ష్మణ్, బాసవేణి రజేందర్, తెలంగాణ రక్షణ సేన మనకోండుర్ నియోజకవర్గ ఇంచార్జ్ బుడుగె పర్శారం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వృక్ష శాస్త్ర విభాగంలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రాం



**జనసైన్యం సిటి**

శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కోసం నిర్వహిస్తున్న అకాడెమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా బోటనీ విభాగ అధిపతి డాక్టర్ సాయిని కిరణ్ ఆధ్వర్యంలో "సుస్థిర వ్యవసాయం కోసం అజోల్లా సాగు మరియు వాణిజ్యీకరణ" అంశంపై హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని SRR మరియు ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ అజోల్లా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందించే సహజ వనరని తెలిపారు. వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు అజోల్లా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. విద్యార్థులు పరిశోధనతో పాటు గ్రామీణ సమాజానికి ఉపయోగపడే సాంకేతికతలను రైతులకు చేరవేయాలని ఆయన సూచించారు.గౌరవ అతిథిగా పాల్గొన్న వైస్-చాన్సలర్ ఓఎస్డీ డా. డి. హరికాంత్ మాట్లాడుతూ యువతలో వ్యవసాయాధారిత ఆవిష్కరణలకు ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు. అజోల్లా సాగు ద్వారా పశువుల మేత, సేంద్రీయ ఎరువు, రైతుల అదనపు ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి హ్యాండ్స్-ఆన్ శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.సభకు అధ్యక్షత వహించిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డా. ఎస్. రామకాంత్ మాట్లాడుతూ శతవాహన విశ్వవిద్యాలయం అకాడెమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించడం అభినందనీయమని తెలిపారు. బోటనీ విభాగం చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వ్యవసాయ పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందిస్తుందని అన్నారు.కార్యక్రమ కన్వీనర్, బోటనీ విభాగాధిపతి డా. కిరణ్ సాయిని మాట్లాడుతూ అజోల్లా సాగు ద్వారా రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించడం కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. శిక్షణలో అజోల్లా పెంపకం, పోషక విలువలు, వాణిజ్య అవకాశాలు, మార్కెటింగ్ విధానాలపై ప్రాయోగిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కో-కన్వీనర్లు డా. ఎల్. శ్రీనివాస్, డా. ఎ. శివ కుమార్, డా. ఎం. అభినేష్ కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుండి వచ్చిన పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు




ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యమిచ్చి.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 169 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 67, కరీంనగర్ నగరపాలికకు 54 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

# సీఎంఆర్‌ఎఫ్ సాయంతో పేదలకు ఊరట




ఆపత్కాలంలో ఆరోగ్యం బాగాలేక ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఊరటనిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో ఆయన 26వ విడుత సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపత్కాలంలో ఎంతో ఊరటనిచ్చే పథకమని అన్నారు. వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఇల్లంతకుంట మండలానికి సీఎంఆర్ఎఫ్ 26వ విడతలో 91 మందికి 26,17,000 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావాలంటే నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా, సత్వరంగా చెక్కులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. బాధితులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ సురేష్ కుమార్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, కె.అంతగిరి, మామిడి రాజు, నేరెళ్ల విజయ్ గౌడ్, నవీన్ కుమార్, బొలవేణి రమేశ్, కాత మల్లేశం, మాధవరెడ్డి,వంచ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆయన తరగతి గదిలో బాలికల ప్రతిభను పరీక్షించారు. పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకం కింద అందిస్తున్న భోజనాలు, వంటల రుచుల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికలతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.

# చెప్యాల గ్రామంలో చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.

చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో యువకులు మహిళలు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత--రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి, కొడిమ్యాల ఫ్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కడారి మల్లేశం, గడ్డం జీవన్ రెడ్డి, నేరెళ్ల మహేష్, బండ శ్రీనివాస్ రెడ్డి, గుడి మల్లికార్జున్ రెడ్డి, కొండూరి రాజేష్, పర్లపల్లి ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, గాజుల అజయ్, మేకల మల్లేశం, హనుమండ్ల అజయ్ రెడ్డి, గోల్కొండ రాజు, సునీల్ రెడ్డి, గోగూరి శేఖర్, మందల ప్రశాంత్, నోముల తిరుపతి, చిర్ర ప్రసాద్, సంతోష్, ఎడమలపల్లె రాఘవ్ రెడ్డి, రాజమల్లు కంబళ్ల, కత్తి నరేష్‌తో పాటు గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముప్పైఏండ్ల పాటు బీఎస్పీ జెండాను విడవని వీరుడు దర్శనం గంగాధర్



**జనసైన్యం సిటి**

రుద్రంగి:- ముప్పైఏండ్ల పాటు బీఎస్పీ జెండాను విడవని వీరుడు దర్శనం గంగాధర్ అని బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు వెములవాడ అసెంబ్లీ రుద్రంగి గ్రామం లో ఏర్పాటు చేయబడ్డ సంస్మరణ సభ లో స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి జిల్లా నుండి నాయకులు కార్యకర్తలు గంగాధర్ గారి సంస్మరణ సభ కు పెద్ద సంఖ్య లో తరలి వచ్చారు. పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం రామచంద్రం మాట్లాడుతూ గంగాధర్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ముప్పై సంవత్సరాలు గా ఏ పార్టీ లోకి వెళ్లకుండా పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని అన్నారు. ఒక పక్క దొరల నియంతృత్వం కొనసాగుతుందని ఈ ప్రాంతంలో యువకులు మావోయిజం వైపు పోతుంటే సామాజిక పరివర్తన కోసం అంబేద్కరిజమే సరైనదని అందుకు బీఎస్పీ ఒక్కటే బహుజనుల మీద జరుగుతున్న వివక్ష దోపిడి దాడుల నుండి కాపాడుతుందని వివరించి ఎంతో మందిని బీఎస్పీ వైపు ఆలోచింప చేశారని గుర్తు చేశారు. పార్టీ సమావేశానికి ఢిల్లీ వరకు సైతం ఆజరయ్యారు అని గుర్తు చేశారు అన్నారు. అన్ని రాజకీయ పార్టీ లు పెట్టిన ప్రలోభాలకు ఏమాత్రం లొంగకుండా తను బీఎస్పీ పార్టీ లోనే కొనసాగిన నికార్సైన నాయకుడు దర్శనం గంగాధర్ అని గుర్తు చేశారు. గజ్జేల అశోక్ పాడిన పాటలకు ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం ఆయన కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యం లో పార్టీ నాయకులు ద్వారా కార్యకర్తల నుండి సేకరించిన 60,000/- అరవై వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అడ్వకేట్ నిషాని రామచంద్రం చేతుల మీదుగా వారికి అందించారు. ఈ సంస్మరణ సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల వెంకన్న , అదిలాబాద్ జోన్ ఇంచార్జి కల్లెపెల్లి రాజేందర్, పార్లమెంట్ ఇంచార్జ్ బోయిని బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మహేష్ , జిల్లా కార్యదర్శి కట్కూరి రమేష్ , జిల్లా మాజీ ఇంచార్జి మేకల మునీందర్ , రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి ఇంతని భాను , మాజీ జిల్లా కార్యదర్శి కట్కూరి శంకర్ , తదితర నాయకులు ఉన్నారు .

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి




ఇల్లంతకుంట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు గొప్ప జాతీయవాది, దేశ సమగ్రత కోసం తన జీవితాన్ని అర్పించిన డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ గారు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటాని పూలమాలలు వేసి జయంతి ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ "ఏక్ దేశ్ మే, దో విధాన్, దో ప్రధాన్ నహి చలేంగే"(ఒక దేశంలో రెండు జెండాలు రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదు) అన్నారని అన్నారు. జమ్మూ కాశ్మీర్ విలీనం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు అని స్పష్టం చేశారు. కాశ్మీర్లో అమలవుతున్న ప్రత్యేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతూ 1953 లో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లోకి ప్రవేశించిన ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కలలుగన్న సమగ్ర సమైక్య భారతదేశాన్ని నిర్మించడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఆయన ఆశయాలు స్ఫూర్తి వంతమైన జీవితం మనకు ఎల్లప్పుడు మార్గదర్శకం కావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్, బిజెపి మండల ఉపాధ్యక్షులు, చింతలపల్లి తిరుపతిరెడ్డి కూనబోయిన బాలరాజ్, , మండల ప్రధాన కార్యదర్శి పినికాసి అనిల్, కరికె నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, నాయిని శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాలువ నరసయ్య యాదవ్ వర్ధంతి వేడుకలు

కరీంనగర్ జిల్లా అఖిలభారత యాదవ మహాసభ, రాష్ట్ర గొర్రెల మేకల పెంపక వృత్తి దారుల సంఘం అధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కీర్తిశేషులు కాలువ నరసయ్య యాదవ్ 7వ వర్ధంతిని కరీంనగర్ ఉజ్వల పార్కు వద్ద గల యాదవ సంఘం భవనంలో అఖిల భారత యాదవ మహాసభ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ మంచాల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కాల్వ నరసయ్య యాదవ్ యాదవ సంఘం కొరకు ఎంతో కృషి చేసినారని అలాగే హమాలి కొరకు పోరాడిన యోధుడు అని అతడి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారి ఆశయాల కనుగుణంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ సంఘం వ్యవస్థాపకుడు మంచాల పోచన్న యాదవ్, 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమురయ్య యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షులు దుంద్ర రాజయ్య యాదవ్, యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు బుచ్చన్న యాదవ్, బండి మల్లేష్ యాదవ్, జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పలుమార్ మల్లేష్ యాదవ్, ముఖేష్ యాదవ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు సంధేవేణి గీతాంజలి యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చర్ల పద్మ యాదవ్, ట్రస్ట్ చైర్మన్ బబ్బురి కుమార్ యాదవ్, పట్టణాధ్యక్షుడు దాడి శంకర్ యాదవ్, నరసన్న కుటుంబ సభ్యులు కాలువ లక్ష్మి, కాల్వ శ్రీనివాసు యాదవ్, జ్యోతి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఏవో సంధ్య, టీచర్ కుమార్



**జనసైన్యం సిటి**

ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల్లో క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో పాటు వారిపై అత్యధిక శ్రద్ధ కనపరుస్తున్నామని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన ఉపాధ్యాయులతో కలిసి శ్రీరాంపూర్ మండల వ్యవసాయ అధికారిని తొట్ల (ముస్కే) సంధ్య, అంకంపల్లి పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్న బండారి కుమార్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వ్యవసాయ అధికారిని సంధ్య తన కూతురు విహాన్సీ, బండారి కుమార్ తన ఇద్దరు కూతుళ్లు ఆధ్యా, రియాలను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించి, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన, శాస్త్రీయమైన విద్యా విధానాలను అమలు చేస్తూ, అక్కడి ఉపాధ్యాయులు పిల్లల్ని అద్భుతంగా తయారు చేయడం గమనించిన వారు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వారు కృషి చేస్తున్నారు. వీరిద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఎందరికో ఆదర్శనీయులు. వీరిని గ్రామం, మండలం, జిల్లాలోని ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతరులకు వీరిద్దరూ ఆదర్శంగా పిలవడం పట్ల వారు మిక్కిలి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పంట చేను లాంటి ప్రభుత్వ పాఠశాలలను వదిలి



తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పిల్లల్ని పంపించడం ఘోరమైన విషయమన్నారు. నేతిబీరలో నెయ్యి ఉండనట్లే, ప్రైవేట్ పాఠశాలల్లో ఏమీ లేదని, 'దూరపు కొండలు నునుపు' అన్నట్లుగా తల్లిదండ్రులు అక్కడ ఏదో ఉందని భ్రమ పడుతున్నారన్నారు. చదువుతోపాటు అక్కడ కనీస సౌకర్యాలు కూడా సరిగా లేవని స్వయాన ఒక విద్యాశాఖ అధికారే చెబుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. పిల్లల్ని బాగా చదివించి, వారిని క్రమశిక్షణగా ఉంచుతూ అద్భుతమైన ఫలితాలు సాధించినందుకు గాను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెండుసార్లు 'బెస్ట్ స్కూల్ అవార్డు' పొందిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మండల వ్యవసాయ అధికారిణి సంధ్య, టీచర్ బండారి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, బండారి శంకర్, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించని కొడుకు




వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించని ఓ కొడుకు, మనుమల పై ఆర్డీఓ కు వృద్ధాప్యం, దానికి తోడు పక్షవాతంతో బాధపడుతున్న వృద్ధ దంపతులు సోమవారం ఫిర్యాదు చేయడం పలువురిని కలచివేసింది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.రెక్కలు ముక్కలు చేసుకొని సాది పెద్ద చేసిన తల్లిదండ్రులను కన్న కొడుకు, వారి వారసులైనా మనుమలు పట్టించుకోక పోగా తండ్రి లేదని మనుమలను సాది, పెద్ద చేసి అప్పులు చేసి మరీ ఉన్నత చదువులు చదివించి అప్పుల పాలైన ఆ వృద్ధులను సాధకపోగా వారి పేరున ఉన్న విలువైన భూమిని కాజేసి నిర్లక్ష్యంగా వదిలివేసి మోసం చేసిన మనుమలు వ్యవహరిస్తున్న తీరు అత్యంత బాధాకరం. అంతేగాక వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటుందని కొనుగోలు చేసిన భూమినిమోసగించి నామిని అయిన తాతకు తెలియకుండా ఆ భూమి ముగ్గురు మనుమలు కాజేశారని, మనుమల నుంచి తిరిగి తన భూమి తనకు ఇప్పించాలని ఆర్డీవో ను ఆ వృద్ధులు వేడుకుంటున్నారు. హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ముషం వీరమల్లు, అతని భార్య ముషం బుచ్చి మల్లమ్మలు అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ఆర్డిఓ కార్యాలయానికి చేరుకొని తమ గోడును వెళ్లబోసుకున్నారు.


వృద్ధాప్యంలో కన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, మోసగించి ఆస్తిని లాక్కోవడం చట్టరీత్యా నేరం అయినప్పటికీ, మన దేశంలో వృద్ధుల రక్షణ కోసం "తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ, సంక్షేమ చట్టం - 2007" (Maintenance and Welfare of Parents and Senior Citizens Ac, 2007) ఉంది అన్నది వారు మరిచారు. ?ఈ చట్టం ప్రకారం బాధితులైన వృద్ధులు ఆర్డీఓ (RDO - Revenue Divisional Officer) కు ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చునన్న ఆశతో వారు ఆర్డీఓను కలిసేందుకు వచ్చామన్నారు.-తాతకు తెలియకుండా భూమిని రీ రిజిస్ట్రేషన్ చేసుకున్న మనుమలు.. ఆస్తిని తిరిగి (సెక్షన్ 23) అప్పగించాలని వేడుకలు:

వృద్ధుల సంరక్షణ చూసుకుంటారనే నమ్మకంతో కొన్నేళ్ల క్రితం ఈ వృద్ధ దంపతులు వీరమల్లు, బుచ్చి మల్లమ్మలు రాంపూర్ గ్రామానికి సమీపంలో ఉండే జమ్మికుంట ప్రధాన రహదారికి రెండవ బిట్టు సర్వే నెంబర్ 170/బి లో 322.43 చదరపు గజాల ఫ్లాట్ ను కొనుగోలు చేసి ముషం వీరమల్లు(తాత) నామినిగా ఉండి కొడుకు(చిన్న కొడుకు చనిపోగా) కొడుకులు అయినా మనవళ్ళు ముగ్గురు ముషం ప్రదీప్, అరవింద్, ప్రశాంత్ పేరిట ఆస్తిని (భూమిని) రిజిస్ట్రేషన్ చేశామన్నారు. కానీ ఆ ముగ్గురు తాతకు తెలవకుండా కొన్ని నెలల క్రితం రీ రిజిస్ట్రేషన్ ముగ్గురి పేరున మార్చి చేసుకున్నారని వీరమల్లు పేర్కొన్నారు. అయినా ఆ ఒరిజినల్ భూమి పట్టా కాగితాలు తన వద్దే ఉన్నాయన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వారు తాత, నానమ్మలను పట్టించుకోవడం లేదన్నారు. చిన్న మనవడు ముషం ప్రశాంత్ ను చదివించేందుకు రూ. 6,39,000 అప్పులు చేసి ఉన్నత చదువులు చదివించగా ప్రస్తుతం ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ గా కొనసాగుతూ ప్రశాంత్ తమను ఏనాడు పట్టించుకోవడం లేదన్నారు. తమకు తెలియకుండానే ముగ్గురు మనుమలు దొంగతనముగా రీ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆ భూమిని తిరిగి తన పేరున మార్చాలని వీరమల్లు ఆర్డిఓ కు విజ్ఞప్తి చేశారు.

ఆ ఆస్తి బదిలీని చెల్లనిదిగా (Void) ప్రకటించే అధికారం ఆర్డీఓ (ట్రిబ్యునల్) కు ఉంటుంది కనుక ?మోసగించి రీ రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని తిరిగి వృద్ధుల పేరిట మార్చాలని ఆర్డీఓకు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రశాంత్ చదువులకు చేసిన అప్పులను రూ. 6,39,000 తిరిగి చెల్లించేలా చూడాలని,

నెలవారీ భరణం (పోషణ ఖర్చులు) తల్లిదండ్రులను సంరక్షించని కొడుకు, సంపాదన కలిగిన మనవళ్ల నుంచి వృద్ధులకు నెలవారీ పోషణ ఖర్చులు (గరిష్టంగా రూ. 10,000 లేదా కోర్టు ఆదేశాల ప్రకారం) ఇప్పించేలా ఆర్డీఓ ఆదేశాలు జారీ చేయాలని వారు ఆర్డిఓ కు ఇచ్చిన వినతి పత్రంలో వేడుకున్నారు.

## ఆర్య జనని -ఉచిత గర్భిణీ స్త్రీల అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం




**జనసైన్యం సిటి**

మీ గర్భంలోని శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడానికి అవసరమైన అవగాహన పొందండి. శిశువు యొక్క సర్వతోముఖ వికాసం దిశగా ఈ కార్యక్రమం రూపొందించబడింది.8 జూలై 2026 (బుధవారం), ఉదయం 10:00--మధ్యాహ్నం 12:30 వరకు వైశ్య భవన్, గాంధీ రోడ్, కరీంనగర్లో డా. ఎడవల్లి శైలజ, వీణ OBG , శివానంద హాస్పిటల్ గారిచే గర్భిణీ సంరక్షణ, పోషకాహారం, శ్వాసాభ్యాసాలు, శిశువు కదలికల పర్యవేక్షణ, వైద్య సహాయం అవసరమయ్యే లక్షణాల గురించి మార్గదర్శనం చేస్తారు. ఇట్టి కార్యక్రమం రామకృష్ణ మఠమ్ హైదరాబాద్ సహకారంతో నిర్వహించబడుతుంది.

## కొండగట్టు దర్శనం ముగించుకుని వస్తుండగా రోడ్డు ప్రమాదం.



**కొడిమ్యాల, జన సైన్యం న్యూస్**

కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేట గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటనపై కొడిమ్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన పోకల మధుకర్ (30), తన స్నేహితుడు యశోద అనిల్‌తో కలిసి కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లాడు. దర్శనం అనంతరం టీవీఎస్ జూపిటర్ (నెం.TG-23A-0939) ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరుగు ప్రయాణం చేస్తుండగా, కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామ శివారులోని ఆర్అండ్‌బీ బ్రిడ్జి సమీపంలో వెనుక నుంచి వచ్చిన టవేరా వాహనం (నెం. AP-28-AX-7578) ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న పోకల మధుకర్ వాహనం నుంచి ఎగిరిపడి బ్రిడ్జిపై పడటంతో తలకు, ఛాతీకి, చెవికి, ముక్కుకు తీవ్ర గాయాలై ఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడు అవివాహితుడని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడి తండ్రి పోకల భూమయ్య కొడిమ్యాల పోలీస్ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు, టవేరా వాహనాన్ని సిద్ధిపేటకు చెందిన జీకూరు తిరుపతి అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎ. నరేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా కామ్రేడ్ కాల్వ నరసయ్య యాదవ్ వర్ధంతి వేడుకలు




ఈ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బొమ్మకల్లు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు స్వర్గీయులు కాల్వ నర్సయ్య యాదవ్ గారి 7వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్. రాష్ట్ర కార్యదర్శి కడారి ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ “ యాదవ జాతిరత్నం బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచిన మన నాయకుడు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కరీంనగర్ జిల్లా సహకార యూనియన్ చైర్మన్ గా మరియు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు గా స్వర్గీయులు కామ్రేడ్ కాల్వ నరసయ్య యాదవ్ గారు ఎన్నో పదవులు చేసి పేదల గొల్ల కురుమల కోసం, గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సమస్యలు ఆర్థిక అభివృద్ధి కోసం తన తుది శ్వాస ఉన్నంతవరకు జీవితాంతం పోరాడారు.

లేబర్ యూనియన్ లీడర్ గాహమాలి సంఘాలకు, రిక్షా కార్మికులకు నాయకత్వం వహిస్తూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారు కేసీఆర్ గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టడానికి కీలకమైన పాత్ర పోషించి భారతదేశ రాజధాని అయిన ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర మాజీ పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గారితో మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ గారితో ప్రతి జిల్లా కలెక్టర్లతో స్టేట్ డైరెక్టర్ తో జిల్లా ల్లో జెడి లతో సంప్రదింపులు చేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సహకార సంఘాల సమస్యలను తీసుకువెళ్లి కెసిఆర్ గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టేలా కీలకమైన పాత్ర పోషించిన గొప్ప ఉద్యమకారుడు ఇలా అనేక సేవలు చేసిన ఆ మహనీయుని స్ఫూర్తితో అయన బాటలోనే మేము నడుస్తూ ఆయన స్థాపించిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘాన్ని ముందుకు తీసువెళ్తున్నాం.

కాల్వ నరసయ్య యాదవ్ గారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో 2014వ సంవత్సరంలో మాజీ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ తో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రఘువీరారెడ్డి యాదవ్ గార్లతో భూమి ఇందిరా గార్డెన్ వద్ద యాదవ మార్కెట్ యార్డ్,వారసంత కోసంస్థలాన్ని పోరాడి సాధించాడు ఇలా ఆయన చేసిన సేవలు ఎన్నో వున్నాయి అని స్మరించుకుంటూ ఆశయాలను సాధిస్తామని ఆయన చేసిన సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి” అని ‘బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన కాల్వ నరసయ్య యాదవ్ గారి ఆశయాలను సజీవంగా ఉంచుతూ, ప్రభుత్వం నుండి గొర్రెల మేకల పెంపకందారులకు రావాల్సిన వాటా ని న్యాయంగా సాధించేందుకు కృషి చేస్తాం” అని బొమ్మకల్ లోని ఆయన స్తూపానికి,విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో కాల్వ నరసన్న కుటుంబ సభ్యులు వారి సతీమణి కాల్వ లక్ష్మికూతురు కాల్వ జ్యోతి కుమారుడు సంఘం రాష్ట్ర కోశాధికారి కాల్వ శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్ కరీంనగర్ జిల్లా యాదవ సంఘం వ్యవస్థాపకులు మంచాల పోచన్న యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్, యాదవ సంఘం కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సందెనవేణి గీతాంజలి,అఖిల భారత యాదవ మహా సభ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ యాదవ్, భూపాల పల్లి రమేష్ యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్ చెందు యాదవ సంఘం మాజీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ ధుంద్ర రాజన్న యాదవ్ ,కరీంనగర్ మండల అధ్యక్షులు రాజు యాదవ్, జంగ తిరుపతి యాదవ్, మన్నవేని కొమురయ్య యాదవ్ ,బాగోతం వీరయ్య యాదవ్, జక్కుల ఆగయ్య యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

## అరుణోదయ నాగన్న కు అశ్రునివాళి



**జనసైన్యం సిటి**

అరుణోదయ కిరణం అస్తమించింది,విప్లవ కెరటం కనుమరుగైంది, ప్రజా గొంతుక మూగబోయింది,ఉద్యమ గాయకుడు, అరుణోదయ నాగన్న గత నాలుగు రోజుల క్రితం అమరుడైనాడు. నేడు సాయంత్రం 4:00గంటల కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి, పాటలతో నివాళులు అర్పించినారు. అనంతరం అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ నాగన్న గొంతుక ప్రజల కోసమే, ప్రజా ఉద్యమాల కోసమే, తన జీవితాన్ని అంకితం చేసినారని తనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్,ఉపాధ్యక్షులు గసికంటి కుమార్, కోశాధికారి తాటిపల్లి జంపన్న, కరీంనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ తిప్ప బత్తిని రవీందర్, కార్యవర్గ సభ్యులు గాజె సంజీవ్ కుమార్,గడ్డం రామ్ ప్రసాద్,మరియు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కీ కృషిచేస్తా ...!




అన్ని వర్గల ప్రజల అభివృద్ధి కీ కృషిచేస్తానని జగిత్యాల జిల్లా కోరుట్ల నియెజికవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. మండలంలోని వేములకుర్తి గ్రామంలో పలువురి మహిళలను,ప్రజాప్రతినిధులను కలిశారు. పెద్ద మాల సంఘం నూతనంగా ఏర్పాటు చేసుకున్న కమ్యునిటి షెడ్డును ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.అనతరం గ్రామంలో ఎమ్మెల్యే ను శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పోతరాజు శివరాజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,మాజీ సర్పంచ్ బుడుత సుదర్శన్,నాయకులు సున్నం సత్యం, మాజీ ఉప సర్పంచ్ అసతి పెద్ద రాజం,మాలేపు లక్ష్మణ్, గుండ భవ్యశ్రీ,కారం ఇంద్రయ్య, దాసరి రంజిత్, కుంబల రాజం,కోత్తుర్ చిన్న నర్సయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.